ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 29, జూలై 2023 16 పేజీలు

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమీషనర్



ముంపు బాధితులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్, సీపీ

వివరాలు 9లో..

# డేంజర్ బెల్స్



తగ్గినట్లే తగ్గి ఉప్పొంగుతున్న గోదావరి

- మూడవ ప్రమాద హెచ్చరిక జారీ
- నేటి ఉదయానికి 60 అడుగులకు చేరే అవకాశం
- భయం గుప్పిట్లో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు
- అష్టదిగ్బంధంలో భద్రాద్రి
- ద్వీపకల్పంగా మారిన బూర్గంపహాడ్
- వందలాది కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలింపు
- అధికారుల సూచనలను తప్పక పాటించాలంటున్న జిల్లా కలెక్టర్
- అత్యవసర సేవలకు హెలికాప్టర్ సిద్ధం
- మేమున్నాం అంటూ ప్రజలకు మనోధైర్యం కల్పిస్తున్న పోలీసు యంత్రాంగం











భద్రాచలం, ప్రభాతవార్త :

గోదావరి వరద ఉధృతి తగ్గడంతో అందరు ఊపిరి పీల్చుకునే వేళ మళ్ళీ ఉధృత రూపం దాల్చింది. గురువారం తగ్గినట్టే తగ్గి శుక్రవారం రాత్రి సమయానికి ఉప్పొంగి డేంజర్ బెల్స్ మోగించింది. రెండవ ప్రమాద హెచ్చరిక ఉపసంహరించుకునే వేళ తిరిగి మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే స్థాయికి గోదావరి ఉధృత రూపం దాల్చింది. చివరి ప్రమాద హెచ్చరికను కూడా అధిగమించి నేటి ఉదయానికి 60 అడుగులకు చేరే అవకాశం ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ప్రకటించడం వరద ఉధృతికి అద్దం పడుతోంది.

వివరాలు 2లో..



# శభాష్ ఎన్డీఆర్ఎఫ్



- ప్రాణాలకు తెగించి 78 మందిని కాపాడారు
- ఎన్డీఆర్ఎఫ్ టీమ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు
- మున్నేరు చరిత్రలో ఇంత ఉధృతి ఎన్నడూ లేదు
- 30 అడుగులకు చేరినా ముప్పు లేకుండా చూసుకున్నాం
- భద్రాచలంలో 60 పునరావాస కేంద్రాలు
- విలేకరుల సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్ :

మున్నేరుకు భారీ వరద సందర్భంగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఖమ్మం చేరుకొని 78 మంది ప్రాణాలను కాపాడిన ఎన్డీఆర్ఎఫ్ బృందానికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఉదయం మున్నేరు తగ్గుముఖం పట్టడంతో ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. వారికి ధన్యవాదాలు చెప్పేందుకే ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మున్నేరు చరిత్రలో ఇంత వరద ఉధృతి చూసింది ఇదే ప్రథమమన్నారు. సుమారు 5 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చిందని, ఎంత వేగంగా వచ్చిందో అంత వేగంగా వెళ్లిందన్నారు.

ఎవరూ ఊహించని విధంగా వరద ఉధృతి వచ్చిందని, 26 అడుగులు దాటి వరద ఉధృతి

2వ పేజీలో...

# డేంజర్ బెల్స్

(మొదటి పేజీ తరువాయి )

గోదావరి బేసిన్‌లోని ఉపనదులైన ఇంద్రావతి, ప్రాణహిత, తాలిపేరు, కిన్నెరసాని వంటి నదులతో పాటు వాగులు, వంకలు వేలాది క్యూసెక్కుల నీటితో ప్రవహిస్తూ గోదావరి నదిలోకి కలుస్తుంది. దీనికి తోడు గోదావరి బేసిన్‌లోని ఎగువభాగమైన మహారాష్ట్రలోని భారీ వర్షాల కారణం చేత శ్రీరామసాగర్‌కు భారీ స్థాయిలో వరద నీరు చేరుతుంది. శ్రీరామ్‌సాగర్ గేట్లు ఎత్తి లక్షలాది క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. లక్ష్మీబ్యారేజ్ నుండి 85 గేట్లను తెరిచి 14,01,250 క్యూసెక్కుల వరద నీటితో దిగువకు ప్రవహిస్తుంది. ఈ వరద ఉధృతితో ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చి ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తూ తెలంగాణ సరిహద్దులో ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర రహదారులపైకి వరద నీటితో రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలంలో ఎగువ భాగాన నుండి వస్తున్న వరదతో గోదావరి ఉగ్రరూపం దాల్చి పొంగి ప్రవహిస్తుంది. ఇప్పటికే భద్రాచలం డివిజన్‌లో ఏడు రోడ్డు మార్గాలను పూర్తిస్థాయిగా భారికేడ్లు పెట్టి ప్రజలెవ్వరూ ప్రయాణించకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశారు. భద్రాచలం - చర్ల జాతీయ రహదారి, భద్రాచలం - కూనవరం జాతీయ రహదారి, సారపాక - బూర్గంపహాడ్ జాతీయ రహదారి, సారపాక - నెల్లిపాకబంజర్, 28వ జాతీయ రహదారులపై వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో రోడ్డు మార్గాలను పూర్తిగా మూసి వేసి అధికారులు హెచ్చరికలు జారీ చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అత్యవసర సమయాల్లో తప్ప ప్రజలెవ్వరూ ప్రయాణాలు మానుకోవాలని గోదావరి పరివాహక ప్రాంతాల్లోకి రావద్దని వస్తే కేసులు పెట్టబడతవ్వదని హెచ్చరిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, అనుదీప్ దురిశెట్టి, పీవో ప్రతీక్‌జైన్, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్పీ వినీత్, ఏఎస్పీ పారితోష్‌పంకజ్, వరద ప్రభావిత ప్రాంతాల డివిజన్, మండల స్థాయి అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించి లోతట్టు ప్రాంత ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలని, ప్రజలెవ్వరూ సరదాల కొరకు, సెల్ఫీల కొరకు గోదావరిని చూడడం కొరకు, చేపల వేటకు నది పరివాహక ప్రాంతానికి చేరకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఇప్పటికే 30 గ్రామాలలో 45 ఆవాసాల్లో 22 పునరావాస కేంద్రాల్లోకి 1593 కుటుంబాలను 4987 మంది నిర్వాసితులను తరలించినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. పునరావాస కేంద్రాలను మరింత పెంచుతూ ప్రజలను అప్రమత్తం చేస్తూ గోదావరి ముంపుకు లోనయ్యే మరిన్ని లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా పునరావాస కేంద్రాల్లో నిరంతర విద్యుత్ కొనసాగేటట్లు విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న ప్రజలకు నాణ్యమైన భోజనం, మంచినీటి వసతి, కల్పించాలని తహసిల్దార్లకు, ఎంపీడీవోలకు ఆదేశించారు. వైద్యశాఖ అధికారులకు అత్యవసర వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వరద ప్రభావిత మండలాలలో అధికారులు విడివిడిగా పర్యటిస్తూ స్థానిక వరద సహాయక చర్యల ప్రత్యేకాధికారులను అప్రమత్తం చేస్తున్నారు.

**– ద్వీపకల్పంగా మారిన బూర్గంపహాడ్**

భద్రాచలానికి గోదావరి అవతలి ఒడ్డున ఉన్న బూర్గంపహాడ్ మండలంలో గోదావరి వరదల ఉధృతి తీవ్ర స్థాయిలో ఉంటుంది. భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక జారీ సమయానికే బూర్గంపహాడ్ మండల కేంద్రం నుండి పారిశ్రామిక ప్రాంతమైన సారపాక 28వ జాతీయ రహదారి, బూర్గంపహాడ్ నుండి ఆంధ్ర ప్రాంతమైన కుక్కునూరు జాతీయ రహదారి, సారపాక నుండి నెల్లిపాక బంజర వెళ్ళే జాతీయ రహదారి వరద నీటితో సంబంధాలు తెగిపోయాయి. దీంతో బూర్గంపహాడ్ మండల కేంద్రం ద్వీపకల్పంగా మారింది. ఇప్పటికే సుమారు 250 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు అధికారులు తెలియజేశారు. వరద ఉధృతి మరింత పెరిగితే మరిన్ని కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించాల్సి వస్తుందని, అందుకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. మండలంలో స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రజలకు నేనున్నాను అనే భరోసా కల్పిస్తూ ముంపు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి దగ్గరుండి పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.

**-అత్యవసర సేవలకు హెలికాప్టర్ సిద్ధం**

గోదావరి ఉప్పొంగి ప్రవహించడంతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఎప్పుడు ఏమి జరుగుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. గత వరదల అనుభవాల దృష్ట్యా సహాయక చర్యలు అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్‌డీఆర్‌ఎఫ్ హెలికాప్టర్‌ను బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ మైదానం నందు సిద్ధంగా ఉంచారు. అదేవిధంగా ప్రత్యేక ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను, లాంచీలను, గజ ఈతగాళ్ళను భద్రాచలం గోదావరి వద్ద సిద్ధంగా ఉంచారు. వరద ముంపు మరింత పెరిగిన ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, ఈ రాత్రి గోదావరి డేంజర్ బెల్ మ్రోగించే అవకాశం ఉందని లోతట్టు ప్రాంత ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గతంలో అనేక చోట్ల వరదల్లో చిక్కుకుపోయిన ప్రజలను హెలికాప్టర్ల ద్వారా రక్షించిన సంఘటనలు ఉన్నాయి. అదేవిధంగా రహదారి లేని ప్రాంతాలలో నిత్యావసర వస్తువులు, భోజన వసతులు తరలించడానికి కూడా హెలికాప్టర్లను ఉపయోగించిన సంఘటనలు అనేకం ఉన్నాయి.

**-మేమున్నాం అంటూ ప్రజలకు మనోధైర్యం కల్పిస్తున్న పోలీసు యంత్రాంగం**

వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ పునరావాస కేంద్రాలకు తరలిస్తూ ఎటువంటి పరిస్థితులలో ఎదుర్కోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని మీకు ఎటువంటి హానీ జరగకుండా చూసుకుంటామని మనోధైర్యం కల్పిస్తున్న పోలీసు యంత్రాంగం. ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్పీ వినీత్, ఏఎస్పీ పారితోష్ పంకజ్ ప్రతిక్షణం, ప్రతి నిమిషం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఏడు మండలాల్లోని పోలీసు అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రజలకు రక్షణగా నిలుస్తూ మేమున్నామనే మనోధైర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బూర్గంపహాడ్, భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం, అశ్వాపురం మండలాల స్థానిక పోలీసు అధికారులు గోదావరి ప్రభావిత కాలనీలో పర్యటించి దగ్గరుండి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. అదేవిధంగా పునరావాస కేంద్రాల్లోని ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలోను, నిర్వాసితులను సామాన్లను పునరావాస కేంద్రాలకు తరలించడానికి అవసరమైన వాహనాలను సమకూర్చడంలోను ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్నారు.

# శభాష్ ఎన్డీఆర్ఎఫ్

(మొదటి పేజీ తరువాయి )

ఎప్పుడు రాలేదని, కానీ ఈసారి 30 అడుగుల పైన వరద ఉధృతి వచ్చిం దని పేర్కొన్నారు. వరద సమయంలో సహకరించిన జిల్లాలో ఉన్న



అధికార యంత్రాంగం అందరికీ ధన్యవాదాలు తెలిపారు. సహజంగా వరద సమయంలో అనుభవం ఉండదు కానీ, దాని సమర్థవంతంగా ఎదుర్కొని పని చేశామని, అందరినీ కూడా రక్షించామన్నారు.కొత్తగూడెం కోసం వెళ్తున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని సీఎం కేసీఆర్‌తో మాట్లాడి ఖమ్మంకు తీసుకొని వచ్చామని వివరించారు. వారు వచ్చే సమయానికి చీకటి పడిందని, ఆ సమయంలో కాపాడతారో లేరో అనుకున్నాం కానీ వారు అందరిని రక్షించారన్నారు. ఆరు నెలల పాప నుండి ముసలి వారి వరకు అందరినీ రక్షించామని, చివరి వ్యక్తిని కూడా తాము రక్షించామన్నారు. అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ బృందానికి ధన్యవాదాలు అని, అందుకే వారిని సత్కరించామన్నారు. అన్ని కూడా నిండు కుండను తలపిస్తున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాల్లో మనమంతా కలిసి పనిచేయాలని కోరారు. భద్రాచలం వద్ద గోదావరిలో 20 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి పడునుందని తెలిపారు. ఇప్పటికే రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు భద్రాచలంలో ఉన్నాయి. ఇప్పుడు ఈ బృందాన్ని కూడా తీసుకెళ్తామన్నారు. ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ వద్ద ఇంటిలో సామన్ల కోసం వెళ్లి వస్తూ సతీష్ మరణం దురదృష్టకరమన్నారు. అతను రెండుసార్లు వెళ్లి మూడవసారి అధికారులు వెళ్లొద్దని చెప్పినా మూడవసారి వెళ్లి ప్రాణాలు కోల్పోయాడని మంత్రి పువ్వాడ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదకర సమయంలో అధికారుల మాటలు వినాలని, ఆ ఒక్క ఘటన జరగకుండా ఉండి ఉంటే బాగుండేదని తెలిపారు. మీడియా మిత్రులు కూడా చాలా రిస్క్ చేస్తున్నారని ప్రస్తావించారు. మళ్లీ పై నుండి వరద వస్తే ప్రజలు పునరావాస కేంద్రాలకు తిరిగి రాలని, అక్కడ మీ కోసం అన్ని సదుపాయాలు కల్పించామన్నారు. సీఎం కేసీఆర్ ప్రజల ప్రాణాలను సురక్షితంగా ఉండాలని ఆదేశించారన్నారు.

భద్రాచలంలో సుమారు 60 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. పోయిన సంవత్సరం ఈ సంవత్సరం అనుకోని వరదలు వచ్చాయన్నారు. వాటిని మేమంతా కలిఇసి సమిష్టిగా ఎదుర్కొన్నామని, ఈ వరదలను కూడా ఎదుర్కొంటామని తెలిపారు. అవసరం కోసం హెలికాప్టర్‌ను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్‌మీట్‌లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఎమ్మెల్సీ తాతా మధు, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, మధుసూదన్ నాయక్, ట్రైనీ కలెక్టర్ రాధికా గుప్తా, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత, పగడాల నాగరాజు, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలిక ఐఐటీలో సీటు సంపాదించడం సంతోషించదగ్గ విషయం


**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబానికి చెందిన కొరసా లక్ష్మి పాట్నా ఐఐటీలో సీటు సంపాదించడం చాలా సంతోషించదగ్గ విషయమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో పాట్నా ఐఐటీలో సీటు సంపాదించిన కొరసా లక్ష్మీ, వారి తల్లిదండ్రులను అభినందిస్తూ, దుమ్ముగూడెం మండలం మారుమూల గ్రామమైన కాటాయిగూడెంకు చెందిన కొరసా లక్ష్మి భద్రాచలంలోని గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదివి ఎంపీసీలో 922 మార్కులు సాధించి, పాట్నా ఐఐటీలో సీట్ రావడం చాలా సంతోషంగా ఉందని, ఐటీడీఏ తరపున ఆమెకు ల్యాప్ ట్యాప్ ఇవ్వడంతోపాటు ఆమె చదువుకు తప్పనిసరిగా ఆర్థిక సహాయం అందజేస్తామని, కొరసా లక్ష్మిని స్ఫూర్తిగా తీసుకొని మిగత గిరిజన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి పై చదువులు చదవడానికి దృఢ సంకల్పం పెట్టుకొని సీట్లు సంపాదించాలని ఆయన తెలుపుతూ మరి ఒకసారి కొరసా లక్ష్మికి, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్, ఇన్చార్జ్ గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్, గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, బాలిక తల్లిదండ్రులు కన్నయ్య, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరదలపై అధైర్య పడకండి

**-అండగా ఉంటా**

**-శాసనసభ్యులు పొదెం వీరయ్య**



**చర్ల ప్రభాతవార్త:** మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలైన తేగడ కొత్తపల్లి లింగాపురం గొంపల్లి గ్రామాలలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు. పునరావాస కేంద్రాలలో ఉన్న తేగడ, మేడివాయి కాలనీ గ్రామస్తులను కలివేరు రైతు వేదికకు. దండుపేట గ్రామస్తులను రాళ్లగూడెం ఎంపీపీఎస్ స్కూల్‌కు తరలించగా వారిని ఆత్మీయంగా పరామర్శించి వారికి అందుతున్న సదుపాయాలపై ఆరా తీసారు. ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని రెవెన్యూ పంచాయతీరాజ్ ఆరోగ్య ఆర్ డ్బ్యూ ఎస్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట పిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, మాత భద్రం కుమార్, ఆవుల పుల్లారావు, శ్రీను, విజయ్, నాయుడు, సుందరి సురేష్, సాల్మన్, ఇర్ప శ్రీను, రాజా, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ముసలిమడుగు గ్రామంలో ప్రభుత్వ హోమియో వైద్యశాల

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండలం ముసలి మడుగు గ్రామం నందు ప్రభుత్వ హోమియో వైద్యశాల భద్రాచలం వారిచే ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంను ముసలిమడుగ గ్రామసర్పంచ్ కుర్సం వెంకటరమణ ప్రారంభించారు. ఈ శిబిరంలో దీర్ఘకాల వ్యాధులకు, వైరల్ ఫివర్ ప్రివెంటెల్ మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, ఫార్మసిస్ట్ రత్నావళి విజయకుమార్, ఏఎన్ఎం సుభద్ర, ఆషాలు సంపత్‌కుమారి, కళాశతి, కె.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### వరదపై అప్రమత్తంగా ఉండండి: ఏఎస్పీ పారితోష్ పంకజ్

**చర్ల ప్రభాతవార్త:** గోదావరి ఉధృతి క్రమ క్రమంగా పెరుగుతున్నందున పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. శుక్రవారం వరద బాధిత గ్రామాలైన జిపి పల్లి, వీరాపురం, మొగళ్లపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ముంపు గ్రామప్రజలతో ఆయన మాట్లాడి తగు సూచనలు అందించారు. గోదావరి మరింత పెరిగే సూచనలు ఉన్నాయని బాధిత ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట సీఐ అశోక్, గ్రామపెద్దలు ఉన్నారు.

# కోదాడలో నీలి జెండా ఎగురవేస్తాం

*కోదాడ రూరల్, జూలై 28 ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో నీలి జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్‌చౌహాన్ ధీమా వ్యకత ం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బిఎస్పీ అన్నారు. 70 సీట్లు బీసీలకు కేటాయించిన ఏకైక పార్టీ బిఎస్‌పి ఒక్కటేనన్నారు. దమ్ముంటే బీసీలకు ఇచ్చే సీట్లను ప్రకటించాలనిఈ బిఆర్ఎస్ పాఈర్టకి సవాల్ విసిరారు. బహుజనుల ఓట్లతో కోదాడ నియోజకవర్గంలో గతంలో వెలమ దొరలు, తరువాత రెడ్డి దొరలు అధికారాన్ని ఏలారన్నారు. ప్రస్తుతం జరగబోయే ఎన్నికలకు కోదాడ నియోజకవర్గానికి తమ పార్ట్ట అభ్యర్థిగా రజాకార్లపై వీరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ వారసునిగా పిల్లుట్ల శ్రీనివాస్‌ను ఎంపిక చేశామన్నారు. కోదాడ రాజకీయాలు గందరగోళంగా ఉన్నాయని, బహుజనులంతా ఏకమై పిల్లుట్ల శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కోదాడలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పార్టీ కార్యక్రమాలన్నీ పార్టీ కార్యాలయం కేంద్రంగానే నిర్వహించబడతాయన్నారు.



కోదాడలో, తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం కోసం ఐక్యంగా ఉద్యమిద్దామన్నారు. ఈ సమావేశంలో కోదాడ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్, బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ఇంచార్జి రాపోలు నవీన్, బుడిగం మల్లేష్ యాదవ్, పిడమర్తి దశరథ, సాలె రామారావు, మాతంగి ఏసుబాబు, కంభంపాటి శ్రవణ్‌కుమార్, చింతల రమేష్, యరసాని కృష్ణ, షర్మిళ, కాంపాటి వీరస్వామి, చిన్నం ఇర్మియ, మెరే ఎల్లయ య్య, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శుద్ధి చేసిన నీటిని తాగాలి

*నడిగూడెం, జూలై 28 ప్రభాతవార్త*

భారీ వర్షాలు కురిసిన నేపధ్యంలో మంచి నీరు కలుషితమయ్యే అవకాశం ఉన్న ందున ప్రజలు శుద్ధి చేసిన నీటిని తాగాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలన్నారు. అంటు వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగితే డయేరియా బారిన పడకుండా ఉండవచ ్చన్నారు.

## స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రంధాలయానికి చేయూత

*కోదాడ రూరల్, జూలై 28 ప్రభాతవార్త*

గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విదా ్యర్థుల సౌకర్యార్థం స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు వారు సీలింగ్ ఫ్యాన్లు, మినరల్ వాటర్ కూలర్ వంటి మౌళిక వసతులు కల్పించడ ం అభినందనీయమని గ్రంధాలయ చైర్మన్ రహీం అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాపూజి శాఖ గ్రంధా లయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దాతలు ముందుకు వచ్చి గ్రంధాలయానికి చేయూతను అందించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. కేవలం విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోగలమని, విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వి నియోగం చేసుకుని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. తమ గ్రంధాలయానికి స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు వారు, దాతలు అందించిన సహ కారం మరువలేనిదన్నారు. అనంతరం గ్రంధాలయానికి



చేయూత నందించిన దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ట్రస్టు అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాసరావు, చారుగండ్ల రాజ శేఖర్, బడుగుల సైదులు, సాంబశివరావు, పైడిమర్రి రామారావు, పందిరి సత్య నారాయణ, వెంపటి ప్రసాద్, శేషుకుమార్, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో భారీ ట్రాఫిక్ జామ్

*కోదాడ టౌన్, జూలై 28 ప్రభాతవార్త*



65వ నెంబర్ జాతీయ రహదారిపై రాకపోకలకు అంతరాయం కలగడంతో కోదాడ పట్టణంలో గురువారం అర్ధరాత్రి నుండి భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఎన్‌టిఆర్ జిల్లా ఐతవరం వద్ద మున్నేరు వాగు 65వ నెంబర్ జాతీయ రహదారిపై నుండి ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిపివేయడంతో కోదాడ పట్టణంగా హుజూర్‌నగర్, మిర్యాలగూడ వైపు వాహనాలను మళ్లించడ ంతో రహదారికి ఇరువైపులా సుమారు 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ చోటుచేసుకుంది. తేలికపాటి వాహనాలను పట్టణంలోకి అనుమతించడంతో శుక్రవారం పట్టణంలో ప్రధాన రహదారి రద్దీగా కనిపించింది. కోదాడ ప్రాంతం నుండి వైద్య, వ్యాపార పనుల నిమిత్తం పెద్ద సంఖ్యలో విజయవాడకు రాకపోకలు కొనసాగిస్తారు. టిఎస్ ఆర్‌టిసి విజయవాడ ఆపై పట్టణాలకు వాహనాలను నిలిపివేయడంతో ముందస్తు సమాచారం లేక అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మున్నేరు వాగు ఉధృతి తగ్గి రాకపోకలకు అనుకూలంగా మరొక రోజు పట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ

*నడిగూడెం, జూలై 28 ప్రభాతవార్త*

9వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో ఇంటింటికి మొక్కలను శుక్రవారం పంపిణీ చేశారు. వర్షాలు కురుస్తుండడంతో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇంటింటికి ఆరు మొక్కలను సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్స య్య, పలువురు వార్డు సభ్యులు పంపిణీ చేశారు. ఈ మొక్కలను ఇ ంటి పరిసరాల్లో నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కల పంపిణీ ప్రారంభించారు. వర్షాలు కురవడంతో హరితహారం కార్యక్రమాన్ని ముమ్మరం చేయనున్నారు.

## యువ నాయకత్వం వైపు మొగ్గు చూపుతున్న నియోజకవర్గ ప్రజలు

*మునగాల, జూలై 28 ప్రభాతవార్త*



నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు యువ నాయకత్వం వైపు మొగ్గు చూపుతున్నారని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. శుక్రవారం 10వ రోజు మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని జగన్నాధపురం, నర్సి ంహులగూడెం, రేపాల, సీతా నగరం గ్రామాల్లో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్ ప్రజలనుద్దేశించి మాట్లా డుతూ కోదాడ నియోజకవర్గంలో ఇప్పటి వరకు పరిపాలించిన ప్రజా ప్రతినిధుల వారసత్వ పాలన, కుటుంబ పాలన పోయి యువ నాయకత్వ పాలన రావాలనే దిశగా ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. జగన్నాధ పురం గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేక గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతునా ్నరన్నారు. అత్యవసర సమయాల్లో హాస్పిటల్‌కు వెళ్లేలోగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*కోదాడ టౌన్, జూలై 28 ప్రభాతవార్త*

ఇన్నాళ్లు వర్షాల కోసం ఎదురు చూసిన రైతన్న పరిస్థితి గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పెనం మీద నుండి పొయ్యిలో పడ్డ చందంగా తయారైందని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ఇన్నాళ్లు వర్షాలు పడాలని కోరుకున్న రైతు ఇప్పుడు ఆగితే బాగని తలుస్తున్నాడన్నారు. బావులు, బోర్ల కింద అరకొరగా సాగు చేసిన పొలాలు వర్షపు నీటితో మునిగి పోయాయన్నారు. కొన్ని గ్రామాల్లో వర్షపు నీటి వరదల వల్ల పొలాల్లో ఇసుక మేటలు వేసిందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే నీటి మునిగిన పంటలను సందర్శించి పూర్తి స్థాయిలో జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని కోరారు. ఈ సందర భ్ంగా నష్టపోయిన పత్తి, మొక్కజొన్న రైతులకు ఎకరాకు రూ. 20 వేలు, ఇతర పంటలకు ఎకరాకు రూ. 15 వేలు చొప్పున పరిహారం అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డాక్టర్‌లు



*కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త :*

కామేపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను డాక్టర్ నెల్లూరి చందన, జి.శిరీషలు శుక్రవారం సందర్శించారు. విద్యార్దినీల ఆరోగ్య పరిస్దితిని అడిగి తెలుసుకున్నారు.పరిశుభ్రతను కూడా పరిశీలించారు.వర్షాకాలం దృష్ట్యా ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధుల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అనంతరం కేజీబీవీ, ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతి గృహంను సందర్శించి విద్యార్ధులకు పరీక్షలు చేశారు.అవసరమైన వారికి మందులను పంపిణీ చేసి ఆరోగ్యపరమైన పలు సలహాలు చూసనలు చేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎం.రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,మ్యాట్రిన్ బి.వసంత, సిబ్బంది, పల్లె దవాఖానా డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగ

*చిట్యాల, జూలై 28 ప్రభాతవార్త*



మొహర్రం పండుగ త్యాగానికి ప్రతీక అని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. మున్సిపల్ చైర్మన్ దంపతులు పీర్లకు బెల్లం, ఊదు సమర్పించి దట్టి కట్టారు. త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగ అని, హిందూ ముస్లింలు కలిసి ఘనంగా జరుపుకుంటారని తెలిపారు.

## వరద నీటి సమస్య పరిష్కారానికి కృషి

*కోదాడ రూరల్, జూలై 28 ప్రభాతవార్త*

మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో నెలకొన్న వరద నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వార్డు కౌన్సిలర్ కోట మధు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎడతెరపి లేని వర్ా ్షలకు వరద నీరు ఆగి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులచే వెంటనే జెసిబి సహాయంతో గూనలు ఏర్పాటు చేసి వరద నీరు సాఫీగా వెళ్లే విధంగా సమస్యను పరిష్కరించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటు వంటి సమస్య తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి పట్టణ అధ్యక్షుడు బొర్రా వంశీనాని, దొంగరి సుధా కర్, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, నాగబ్రహ్మాచారి, శేఖర్, మీరా, వార్డు ఆఫీ సర్ రాజయ్య, వార్డు జవాన్ కిషోర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.






## పునరావాస కేంద్రాలను పరిశీలించిన సీపీయం బృందం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ముంపు గ్రామాల ప్రజలను వివిధ పునరావాస కేంద్రాలకు తరలించడంతో పునరావాస కేంద్రాల వద్ద వారికి అందుతున్న సౌకర్యాల గురించి దుమ్ముగూడెం సీపీయం పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ శుక్రవారం పునరావాస కేంద్రాలను పరిశీలించి వరద బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రాలకు తరలివెళ్ళిన కుటుంబాలకు, వరద ముంపుకు గురైన గ్రామాల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగువాయిబాడువ గ్రామంలోని పునరావాస కేంద్రాన్ని సందర్శించిన అనంతరం వరద బాధిత బాధిత కుటుంబాలతో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ నాయకులు యలమంచి శ్రీనుబాబు, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, సర్పంచ్‌లు రాజేష్, పూనెం కనకదుర్గ, మిడియం జయ, బిలపాటి రాజు, కొమురం చంటి, బైరెడ్డి సతీష్, వేమన వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాల్లో వైద్యశిబిరాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గోదావరి వరద ప్రభావిత గ్రామాల ప్రజలను దుమ్ముగూడెం మండల అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించడంతో ఆ కేంద్రాల వద్ద వైద్యశిభిరాలను ఏర్పాటు చేశారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆద్వర్యంలో మంగువాయిబాడువ ఆశ్రమ పాఠశాలలో వైద్యశిభిరం నిర్వహించారు. ఆయుష్ డైరెక్టర్ ఆర్.డీ.డీ మల్టీజోన్ 1 ఆదేశాల మేరకు ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యురాలు డా.ఉషారాణి ఆధ్వర్యంలో మంగువాయిబాడువ ఆశ్రమ పాఠశాలలో ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిభిరంలో ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ హోమియో వైద్యశాల పర్ణశాల వైద్యాధికారి డా.జీ.రాజేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన హోమియోపతి వైద్యశిభిరాన్ని పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ప్రారంభించారు. గోవిందాపురం గ్రామంలో జరిగిన ఈ వైద్యశిభిరంలో పలువురు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.




# ఇల్లు కూలిపోయిన వారు టార్పలిన్‌ల కోసం సంప్రదించండి

**-ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు**

భద్రాచలం, ప్రభాతవార్త :



రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరదలతో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వ అధికారులతో పాటు తాకిడి ఇల్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులను సహాయక చర్యలలో పాల్గొనాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మరియు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డా.తమిళిసై సౌందర్యరాజన్ ఆదేశించారని కావున రెడ్‌క్రాస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా సభ్యులందరూ సన్నద్ధం కావాలని జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు పిలుపునిచ్చారు. శుక్రవారం భద్రాద్రికొత్తగూడెం శాఖ కార్యవర్గ సమావేశాన్ని డా.ఎస్.ఎల్.కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జిల్లాలో గోదావరి పరివాహక ప్రాంతంలో వరదలతో పూర్తిగా ఇల్లు కూలిపోయిన వారు, వారి పేర్లను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం రక్తనిధి కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. వాటిని పరిశీలించి టార్పాలిన్స్‌లను అందజేస్తామని, బాధితులు హెల్త్‌లైన్ సెంటర్ అయిన 7330779297,9494728027 నెంబర్ సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. వై.సూర్య నారాయణ, జీ.రాజారెడ్డి, టీ.సిద్ధులు, ఏ.జగదీష్, చావా లక్ష్మినారాయణ, బీ.హరిశ్చంద్రనాయక్, పీ.దేశప్ప, వై.భానుప్రసాద్, బీ.వెంకటరెడ్డి, రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు ధైర్యం చెప్పి, మేమున్నామంటూ భరోసా

**-వరదలు తగ్గుముఖం పట్టే వరకు అప్రమత్తంగా ఉండాలి**

**-పునరావాస కేంద్రాలను సందర్శించిన ప్రభుత్వ విప్ రేగా**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండలంలోని గోదావరి ముంపు ప్రాంతాలలోని పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించారు. అదేవిధంగా కస్తూరిబా, గాంధీ బాలిలక విద్యాలయంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని, సారపాక గ్రామపంచాయతీలోని బిపిఎల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ, ప్రజలకు అండగా నిలబడుతున్నామన్నారు. మెడికల్ క్యాంపులు, వసతులు పరిశీలించారు. ప్రాంతాలలోని వదర బాధితులకు అండగా నిలుస్తూ వారికి ధైర్యం కల్పించారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు బాధితులకు భోజనం వసతులతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేపడుతున్నామని అన్నారు. వరద బాధితులకు పార్టీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటున్నామని అన్నారు. ఈ ప్రకృతి విలయానికి తల్లాడిన ప్రాంతాలలో ముమ్మరంగా చర్యలు చేపడుతున్నామన్నారు. రేస్క్యూ టీంలు గజ ఈత గాళ్ళు పడవలను అందుబాటులో ఉంచామని, సహకారాలతో అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. అలాగే ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనిచేస్తున్నారు అని తెలిపారు.

# బాధితులను పునరావాస కేంద్రాలకు సీఐ బాలకృష్ణ, ఎస్ఐ బి.రాము



సారపాక ప్రభాతవార్త:

జిల్లా పరిపాలనా అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం బూర్గంపహాడ్ మండలం సారపాక భాస్కర్ నగర్, ఎస్టీ కాలనీ ఏరియాలో గోదావరి వరద ముంపుకు గురికానున్న సుమారు 100 కుటుంబాలను అశ్వారావుపేట సీఐ బాలకృష్ణ, పాల్వంచ ఎస్ఐ బి.రాము స్థానిక బిఆర్ఎస్ నాయకుల సహకారంతో సారపాక బీపీఎల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. పునరావాస కేంద్రాల తరలింపులో బీఆర్ఎస్ నాయకులతో పాటు సిపిఎం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులతో పాటు స్థానిక యువత ముందంజలో ఉండి ట్రాక్టర్ల మీద సామాన్లు తరలించారు.

**-అత్యవసరం కొరకు సిద్ధంగా ఉంచిన ఆర్మీ హెలికాప్టర్**

ప్రకృతి విలయతాండవం చేస్తున్న ఈ తరుణంలో ఏదైనా అత్యవసర విపత్తు, నివారణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్మీ హెలికాప్టర్‌ను సిద్ధం చేసింది. గతంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన, ప్రస్తుత గోదావరి వరద ప్రత్యేక అధికారిగా ఉన్న అనుదీప్ దురిశెట్టి పర్యవేక్షణలో ఆర్మీ హెలికాప్టర్‌ను బీపీఎల్ స్కూల్ నందు సిద్ధంగా ఉంచి, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్, ఎస్పీ డాక్టర్ వినీత్ జీ. జిల్లా అధికారలు సమన్వయంతో ఏర్పాట్లు పరిశీలిస్తూ, ప్రతి నిమిషం అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.






# గ్రామాలలో సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించండి

## -సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి -వర్షాల ప్రభావంపై అప్రమత్తంగా ఉండండి

**మండల సమావేశంలో జిల్లా పరిషత్‌చైర్మన్ కమల్‌రాజ్**

*మధిర,జులై28(ప్రభాతవార్త)*

గడిచిన వారంరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపధ్యంలో గ్రామాలలో నెలకొన్న పరిస్థితులపై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ అధికారులను కోరారు. శుక్రవారం ఆయన మధిర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మెండెంలలిత అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వర్షాల నేపధ్యంలో గ్రామాలలో ఉన్నచెరువులు, కాలువలు, కుంటలలలో నీటి ప్రవాహ స్థితిపై నిత్యం పర్యవేక్షణ చేపట్టాలని, అలాగే సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలను నిర్మూలించే దిశగా గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్యచర్యలు, తాగునీటి సౌకర్యాన్ని ఆటంకంలేకుండా కొనసాగించడం, ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులను శుభ్రపరచడం, దోమలు నిలిచేందుకు వీలు లేకుండా బ్లీచింగ్ చేయడం,పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. వ్యవసాయ శాఖ యంత్రాంగం గ్రామాలలో పంటల పరిస్థితులపై నివేదికలను సిద్ధం చేయాలన్న



లింగాలకమల్‌రాజ్, రైతాంగానికి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుకు అవసరమైన సూచనలను అందించాలన్నారు. అలాగే వైద్యఆరోగ్యశాఖ పర్యవేక్షణలో బాగంగా క్షేత్రస్థాయిలో సీజనల్ వ్యాధులపై అవగాహనతో పాటు పిహెచ్‌సిలు, సిహెచ్‌సిల పరిధిలో అత్యవసర వైద్యసేవలను అందించేందుకు వీలుగా వైద్యఆరోగ్యశాఖ యంత్రాంగం పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. అలాగే గ్రామాలలో విద్యుత్ తీగలు, స్థంబాల పరిస్థితిపై పరిశీలన చేసి ప్రమాదాలకు ఆవకాశం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న తీవ్రవర్షాల ప్రభావం నేపధ్యంలో అన్ని శాఖల అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈసమావేశానికి ఎంపిడివో సిలార్‌సాహేబ్, ఎంపిపివైర్మన్ బంధంశ్రీనివాసరావు,తహశీల్దార్ జి.కృష్ణ, ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్, సిఐ బి.వసంత్‌కుమార్, వ్యవసాయశాఖ ఎడి డిఎస్‌కెశ్రీనివాస్, పలుశాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు,ఎంపిటిసిలు,పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**వైరా ఏరు పరిసరాలను పరిశీలన :** వర్షాలతో వరదనీటితో ఉధృతంగా ప్రవహిస్తున్న వైరా ఏరును జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ అధికారులు,మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోకలత,కౌన్సిలర్‌లు,నాయకులతో కలిసి పరిశీలించారు. రాబోయే రెండుమూడు రోజుల్లో వర్షాలు కురిస్తే ఏటిలో నీటి ప్రవాహం పెరిగే పరిస్థితులపై చర్చించిన ఆయన పరివాహక ప్రాంతంలో అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## అంతర్గత దారుల నిర్మాణం మరిచిన అధికారులు

### -మున్సిపాలిటీలో పలు ప్రాంతాల్లో తెదేపాబృందం పర్యటన



*మధిర,జులై28(ప్రభాతవార్త)*

మధిర మున్సిపాలిటీ పరిధిలోని అనేక ప్రాంతాలలో ఉన్న అంతర్గత రహదారుల నిర్మాణాలపై మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్,అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు. శుక్రవారం ఖమ్మంపార్లమెంటరీకమిటి ఉపాధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు నేతృత్వంలో నాయకుల బృందం 17,14,2వవార్డులలో పర్యటించారు. లడక్‌బజార్,సాయిబాబాటెంపుల్ ఏరియా,యాదవబజార్, మసీద్ ఏరియా తో పాటు అనేక ప్రాంతాలలో అంతర్గత రహదారులుగా ప్రజలు ఉపయోగిస్తున్న దారులను నిర్మాణం చేయడంపై గడిచిన 8ఏళ్ళకాలంలో మున్సిపాలిటీ చర్యలు చేపట్టక పోవడం, కనీసం ఈదారులు ఉన్నాయా అన్నది కూడా తెలియకుండా వ్యవహరించడంను తీవ్రంగా గర్హించారు. ప్రస్తుతం వారం రోజులుగా కురిసిన వర్షాల ప్రభావంతో ఈప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ మంజూరు చేసిన ప్రత్యేక నిధులతో ఈప్రాంతాలలోని రహదారులను నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్‌చేసారు. నాయకులు చెరుకూరివెంకటేశ్వరరావు, మేడావెంకటేశ్వర రావులతో పాటు పలువురు ఉన్నారు.

## విద్యుత్‌కార్యాలయ నిర్మాణ స్థల పరిశీలన



*మధిరటౌన్,జులై28(ప్రభాతవార్త)*

పట్టణంలో ఉన్న విద్యుత్‌శాఖ సబ్‌డివిజన్ నూతన కార్యాలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని శుక్రవారం అధికారుల పరిశీలించారు. మధిర తహశీల్దార్ జి.కృష్ణ, వైరా డిఇ కృష్ణ తో పాటు జెఇవో రవివర్మ, రూరల్ ఎఇ నాగేశ్వరరావులతో కలిసి ప్రస్తుతం ఉన్న కార్యాలయ ప్రాంతం తో పాటు సమీపంలో ఎన్ఎస్‌పి పరిధిలోనే ఉన్న స్థలాన్ని పరిశీలించారు. స్థలానికి సంబందించిన వివరాలను ఎన్ఎస్‌పి అధికారులతో మాట్లాడి నివేదికను కలెక్టర్‌కు అందచేయనున్నట్లు తహశీల్దార్ తెలిపారు.

## భారీ వర్షానికి ప్రమాదంలో కల్వర్టు

*కారేపల్లి, జూలై 28, (ప్రభాతవార్త) :*

గత 3రోజులుగా కురుస్తున్న భారీ వర్షం ఫలితంగా మాచారం, కారేపల్లి రహదారి మార్గంలో మల్లన్న గూడెం సమీపంలోని మూలమలుపు వద్ద కల్వర్టు ప్రమాదకరంగా మారింది. వరద కోత ప్రభావంతో బిటీ రహదారి కింద మట్టి కొట్టుకుపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర విఘ్నాతం కలగుతుంది. ప్రతినిత్యం ఈ రహదారి మార్గం ద్వారా వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగుతుండడంతో పాటు ఖమ్మం మాచారం గ్రామాల మధ్య ఆర్టీసీ బస్ సర్వీసులు నిలిచిపోయాయి. ఈ మార్గం మండల అధికారులు వివిధ గ్రామాలకు వెలుతున్న ద్వారా కల్వర్టు ను గుర్తి పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. ఈ మార్గంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ మార్గాన్ని పర్యవేక్షించాల్సిన రహదారులు భవనాల శాఖ అధికారులు ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా...? అనేది చర్చని యాంశంగా మారిం ది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే కల్వర్టు మరమ్మత్తులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మండలంలో పర్యటించిన భట్టి విక్రమార్క



*ముదిగొండ, జూలై 28, (ప్రభాతవార్త) :*

సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించారు. మొదట మండలంలోని సువర్ణపురం గ్రామంలో శిథిలా వ్యవస్థలో ఉన్నటువంటి ఇండ్లను పరిశీలించారు. అదే గ్రామానికి చెందినటువంటి ఒక చిన్నారి భట్టి



విక్రమార్క దగ్గరకు వచ్చి తాతయ్య మాకు ఇల్లు లేదు... మా మీద దయ ఉంచి మాకు ఇల్లు ఇప్పించాలని అడగడంతో ఆ చిన్నారిని దగ్గరకు తీసుకొని చిట్టితల్లి మరో 4నెలలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంద.ఇ తప్పనిసరిగా మీలాంటి నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 5లక్షలతో పక్కా ఇల్లు కట్టించి ఇస్తామని ఆ చిన్నారిలకు మాట ఇచ్చారు. అనంతరం పెద్దమండవ గ్రామానికి చేరుకొని మున్నేరు పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి రైతుల పొలాలను పరిశీలించారు. ప్రతి ఏటా మున్నేరు వరద ఉధృతికి 40ఎకరాల భూమి కోతకు గురవుతుందని వరద పరివాహక రైతులు సీఎల్పీ నేతకు మొరపెట్టుకొని ఏలాగైనా కరకట్ట చేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు, ముదిగొండ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మానాయక్,మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ముచ్చర్లలో నిల్వ నీరు తొలగింపు

**కామేపల్లి:** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో పలుచోట్ల వర్షపు నీరు నిల్వ ఉండి స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో స్పందించిన సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ శుక్రవారం కూలీల సాయంతో కాల్వలు తీయించి నీరు నిల్వ లేకుండా చేయించారు.

## 2వ విడత గొర్రెల పంపిణీ



*ముదిగొండ, జూలై 28, (ప్రభాతవార్త) :*

మండలంలోని బాణాపురం గ్రామంలో 2వ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ముదిగొండ పశువైద్య అదికారి డా॥ అశోక్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, సర్పంచ్ ఆవుల లక్ష్మారమ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, రైతు సమన్వయ కన్వీనర్ పోట్ల ప్రసాద్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పచ్చ సీతారామయ్య, మీగడ శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా లబ్దిదారులైన భాణాపురం గ్రామానికి చెందిన చప్పిడి కృష్ణ, చిర్రా నాగయ్య, వడ్లపూడి ఉప్పలయ్య, అల్లిక నాగమణి, వంగూరి మాధవరావు, పండ్రేగుపల్లి గ్రామానికి చెందిన కట్రాల రామయ్యలకు గొర్రెల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ పోట్లబాబు, నెల్లూరి హన్మంతరావు, ఉప సర్పంచ్ చింతకాయల రామారావు, పండ్రకొల్ల రాంబాబు, చిర్రా లింగయ్య, సంఘాల నాయకులు, గ్రామస్తులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వరద పరిస్థితులను పరిశీలించిన జడ్పీటీసి

*కామేపల్లి, జూలై 28 (ప్రభాతవార్త) :*



కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో భారీ వర్షాల వల్లన ముంపుకు గురైన లోతట్టు ప్రాంతాలలో పరిస్థితులను జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్‌నాయక్ శుక్రవారం పరిశీలించారు.చాలా చోట్ల వర్షపు నీరు చెరువులకు పొలాలకు వెళ్ళే దారుల్లో కొందరు భారీగా మట్టిని పోయించడం వల్ల ఎక్కువ నీరు ఇండ్లల్లో, బాత్రూములలో, వంట గదులలో చేరి బురదమయంగా మారుతున్నాయన్నారు.ఈ పరిస్థితులను అధికారులకు గమనించి మట్టిని తీయించి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.




## పంచాయతీలకు నిధులు ఎక్కడ.?

### - పంచాయతీలను గాలికొదిలేసిన కేసీఆర్

పాల్వంచ, జూలై 28 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు నెలలు గడుస్తున్నా నిధులు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పాల్వంచ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ గద్దల రమేష్ అన్నారు. దేశ వ్యాప్తంగా పక్క రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ అన్ని మైకులు ముందు స్టేజీలపైన బంగారు తెలంగాణ అని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రంలో సర్పంచ్‌లను అప్పులు పాలు చేసి అడుక్కునే స్థితికి తీసుకొచ్చి ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవు తుందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

## అధికారులు వరద నష్టాన్ని అంచనా వేయాలి

పాల్వంచ, జూలై 28 - ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వచ్చిన వరదల వల్ల మండలంలోని రైతులకు జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం పాల్వంచ మండలంలోని రంగాపురం, నాగారం ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి ఆ4యన పర్యటించారు. వరదల వల్ల కొట్టుకుపోయిన నాగారం చెక్‌డ్యామ్‌ను, రంగాపురం వద్ద దెబ్బతిన్న కిన్నెరసాని వంతెనను పరిశీలించారు. ఏవో శంభోశంకర్‌తో మాట్లాడారు. సుమారు 35 మోటార్లు కొట్టుకుపోయాయని, వాటిని అంచనా వేయాలన్నారు. మల్లెల శ్రీరాంమూర్తి, ఎంపీపీ సరస్వతి, ఎస్వీఆర్‌కే ఆచార్యులు, కాటారపు లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు బానోత్ రాజా, మాలోత్ హరి, భూక్యా రవీందర్, భూక్యా విజయ్, ఉప సర్పంచ్ రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకఉలు నారకట్ల రాజశేఖర్, దుర్గా ప్రసాద్, కంచర్ల రామారావు, బానోత్ శ్రీను, తేజావత్ కోటయ్య, రామా, శ్రీను పాల్గొన్నారు.

## వాతావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటాలి

లక్ష్మీదేవిపల్లి, జూలై 28 - ప్రభాతవార్త:

వాతావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పర్యావరణ ఫరిరక్షణ వారం పిలుపులో భాగంగా ఐదవ రోజు శుక్రవారం మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ కార్యాలయంలో ఆయన మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చెప్పారు. లయన్ షాజీరావు, సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, లగడపాటి రమేష్, కూరా శ్రీధర్, కొయ్యడ నగేష్, మచ్చ వెంకటేశ్వరరావు, సాంబయ్య, వీరాచారి, సురేష్ పాల్గొన్నారు.



# కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ : ఎమ్మెల్యే రాములు నాయక్

జూలూరుపాడు, జూలై 28 - ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో శుక్రవారం వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ 38 మందికి కల్యాణలక్ష్మీ, సీఎం సహాయనిధి చెకునకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నిరుపేద కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహాలకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పేరుతో ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. తహసీల్దార్ శారద, ఎంపీపీ లావుడ్యా సోనీ, జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, పొన్నెకంటి సతీష్ కుమార్, నున్నా రంగారావు, ఎంపీటీసీ పెండ్యాల రాజశేఖర్, వేల్పుల నరసింహా రావు, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.



## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలి

### - జేవీఆర్‌వోసీ, కిస్టారం ఓసీలను సందర్శించిన డైరెక్టర్

కొత్తగూడెం, జూలై 28 - ప్రభాతవార్త:

వర్షాలు తగ్గుముఖం పట్టినందున రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని సింగరేణి డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఏరియా జీఎం శాలెంరాజుతో కలిసి కిస్టారం ఓసీ, జేవీఆర్‌వోసీలను సందర్శించారు. వర్షం తగ్గుముఖం పట్టిందని, ఉత్పత్తిని ప్రారంభించాలని, ఓసీ క్వారీల్లో చేరిన నీటిని బయటికి తోడేందుకు చర్యలు ముమ్మరం చేయాలన్నారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీవోలు వెంకటాచారీ, ఎంవీ నరసింహారావు, పి.నరసింహారావు, జేవీఆర్‌వోసీ మేనేజర్ బి.రామకృష్ణ, కిస్టారం ఓసీ మేనేజర్ మధుసూధన్, సర్వే ఆఫీసర్ రాందాస్, విక్రంబాబు, రమణారెడ్డిలు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసిన అభిమానులు

పాల్వంచ, జూలై 28 - ప్రభాతవార్త:

పవర్ స్టార్ పవన్‌కల్యాణ్, సాయిధరమ్ తేజ్ నటించిన బ్రో



సినిమా విడుదలై సూపర్ డూపర్ హిట్ అయిన సందర్భంగా ఖాసీం న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు. బ్రో సినిమా విడుదలై సూపర్ డూపర్ హిట్ అయిన సందర్భంగా ఖాసీం న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో చిరంజీవి పవన్ కల్యాణ్ సాయి ధరంతేజ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తర్వాత కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ జనసేన అధ్యక్షులు రాంబాబు, దేవ గౌడ్, బాషా, బాలాజీ, అరుణ్, చంద్, ప్రవీన్, సిద్దు పాల్గొన్నారు.

## మత్తడి వద్ద బుంగను మరమ్మతులు చేసిన ఆర్ఐ

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 28 ప్రభాతవార్త :

మండలం లోని పామునూరు గ్రామంలోని బంధం చెరువు మత్తడి వద్ద బుంగ పడింది. చెరువు నీరు వరదవల్ల చెరువుకట్ట తెగే ప్రమాదం ఉండడంతో సమాచారం అందుకున్న స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అర్జున్, వీఆర్ఏ రాజుతో సంఘటన స్థలానికి చేరుకుని ఇరిగేషన్ ఏఈ యాసర్, రైతుల సహాయంతో బుంగకు గడ్డిమోపులు, ఇసుక బస్తాలు నింపి బుంగను తాత్కాలిక మరమ్మతులు చేశారు.

## సాయం చేయడంలోనే అసలైన ఆనందం

### పులిపాటి ఫౌండేషన్ అధ్యక్షులు వెంకయ్య

### పుట్టిన గడ్డకు ఎదో చేయాలన్న తపన

### ప్రతి ఏటా పేదలకు దుస్తుల పంపిణీ

చింతకాని ప్రభాతవార్త :



ఎదుటి వారికి సాయం చేయడంలోనే అసలైన ఆనందం ఉందని పులిపాటి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులిపాటి వెంకయ్య ఆనందం వ్యక్తం చేశారు. మండల పరిధిలో నేరడ గ్రామంలో శుక్రవారం వెంకయ్యకమలమ్మల తల్లిదండ్రులు పులిపాటి లక్ష్మయ్య, వెంకటరత్నమ్మ, గోగడ కోటేశ్వర్‌రావు, సుబ్బమ్మల





జ్ఞాపకార్ధం లక్ష రూపాయాల విలువ చేసే దుస్తులను పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ.. తాను పుట్టి పెరిగిన గ్రామానికి ఎంతో అండగా నిలవాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. అందులో భాగంగానే ప్రతి ఏటా గ్రామంలో తమ కుటుంబ సభ్యుల పేరుతో మొహరం పండగ నాడు పేదలకు దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎదుటి వారికి సాయ పడే గుణం అలవర్చుకోవాలని సూచించారు. పులిపాటి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు పులిపాటి కమలమ్మ, బాబు, లక్ష్మీపతి, వీరభద్రం, శ్రీను, మంకెన నాగేశ్వర్‌రావు, మేడ నర్సయ్య, ఆలిస్యం నాగేశ్వర్‌రావు, పానకాలు, శేషగిరి ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆహారం పంపిణీ

### -ఛత్తీస్‌ఘడ్‌లో ఘనంగా సీఆర్‌పీఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సీఆర్‌పీఎఫ్ 85వ వ్యవస్థాపక దినోత్సవాన్ని దుమ్ముగూడెం మండల సరిహద్దు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దబ్బమార్క, పోత్కపల్లి, పాలోడి కిష్టారం, పెద్దగూడెం, తదితర గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారత్ కి వీర్ సమగ్రనిధి కింద 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్‌కుమార్ శ్రీవాత్సవ్ ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ 85వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులు అర్పించి శిభిరాల వద్ద చెట్లు నాటారు. నిరుపేద కుటుంబాలకు ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ .. సీఆర్‌పీఎఫ్ ప్రజల కొరకు చేస్తున్న సేవల గురించి వివరించారు. అమరవీరుల కుటుంబాలకు ప్రయోజనం కలిగించాలని భారత్ కీ వీర్ సమగ్ర నిధి కింద ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'వార్త'కు స్పందించిన కలెక్టర్

**- పెనుబల్లి గ్రామంలోని గోధుమవాగు వంతెన పరిశీలన**

**- గ్రామంలో వెంటనే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని ఆదేశం**



*మంచుపల్లి, జూలై 28 - ప్రభాతవార్త:* జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న పెనుబల్లి పంచాయతీ ప్రజలు పడుతున్న ఇబ్బందులు, ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేస్తూ శుక్రవారం 'వార్త' పత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల స్పందించారు. శుక్రవారం ఉదయం పెనుబల్లి పంచాయతీని సందర్శించి గోధుమవాగు వంతెనను పరిశీలించారు. ఎవరు కూడా దీనిపై ప్రయాణం చేయకూడదని, ఏదన్నా అత్యవసరం అయితే తప్ప పోలీసుల సహాయంతో చర్యలు చేపడతామని, ఈ వాగు ప్రతిష్టతపై వారు డీఈ పంచాయతీ రాజ్ సత్యనారాయణ వివరణ కోరగా... వారికి తగు సూచనలు జారీ చేయడం జరిగిందని అన్నారు. బారికేడ్లు తదితర బందోబస్తు చర్యలు తక్షణమే తీసుకోవాల్సిందిగా పంచాయతీకి తెలియజేశారు. అత్యవసరంగా వైద్య సేవలు నిమిత్తం బయటికి వెళ్లేందుకు ఇబ్బంది కరంగా ఉందని కలెక్టర్‌కు తెలపడంతో వెంటనే ఆమె స్పందించి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డీఆర్‌డీవో, అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ రాజు, ఆర్డీవో శిరీష, జెడ్పీ సీఈవో మెరుగు విద్యాలత, తహసీల్దార్ వనం కృష్ణప్రసాద్, ఎంపీడీవో మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, సర్పంచ్ రెడ్డి శ్రీను, కార్యదర్శి కార్తీక్, డీఎస్పీ, సీఐలు కరుణాకర్, రమేష్, ఎస్సైలు పాల్గొన్నారు.

## శ్రీనివాసకాలనీలో పర్యటించిన ఎడవల్లి

*పాల్వంచ, జూలై 28 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణంలోని శ్రీనివాసకాలనీలో మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యానికి అస్తవ్యస్తంగా తయారైన కాలనీలను టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పరిశీలించారు. మున్సిపాలిటీలో ఉన్న శ్రీనివాసకాలనీ అధికారులకు కానీ, ప్రజా ప్రతినిధులకు కానీ కనిపించడం లేదా అంటూ ఆరోపించారు. గతంలో మున్సిపల్ కమిషనర్‌కు ఇక్కడి డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు గురించి మాట్లాడిన పరిస్థితి మారకపోవడం శోచనీయ మన్నారు. పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేసే అధికారులకు డ్రైనేజీ వ్యవస్థ సరిగా ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ఉండాలన్నారు. నూకల రంగారావు, కొండం వెంకన్న గౌడ్, వారీ, యమ్మన భానుతేజ, చంద్రగిరి సత్యనారాయణ, లోగాని మురళి, పసుపులేటి వీరబాబు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టం అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం

*కొత్తగూడెం, జూలై 28 - ప్రభాతవార్త:* విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కార్పొరేట్ విద్యాసంస్థలకు పరోక్షంగా సహకరిస్తోందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీం ఆరోపించారు. స్థానిక శేషగిరి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు విద్యను చేరువ చేసేందుకు రూపొందించిన విద్యాహక్కు చట్టాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని, ప్రసంగాలకు, ప్రకటనలకే ఈ చట్టం పరిమితం అవుతోందన్నారు. అనేక పాఠశాలలు, వసతి గృహాల్లో కనీస సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, నీటి సమస్య, మరుగుదొడ్లు, తరగతి గదులు, అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉందన్నారు. సౌకర్యాలు లేకపోవడంతో పేద విద్యార్థులు



చదువులకు స్వస్తిచెప్పి ఇంటిదారి పట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యకు పెద్ద పీట వేస్తున్నామని, చెప్పుకుంటూ ఇబ్బడి ముబ్బడిగా ఏర్పాటు చేసిన గురుకులాల్లో సమస్యల వలయంగా మారాయని, విద్యా సిబ్బందిని నియమించకుండా, కనీస సదుపాయాలు కల్పించకుండా గాలికి వదిలేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో జర్పుల ఉపేందర్, హరీష్, షాహెద్, అజీత్, సృజన్, పవన్‌సాయి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## త్రీటౌన్ సీఐను కలిసిన బీజేపీ నాయకులు



*కొత్తగూడెం క్రైం, జూలై 28 - ప్రభాతవార్త:* కొత్తగూడెం త్రీటౌన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన మురళిని బీజేపీ నాయకుడు లక్ష్మణ్ అగర్వాల్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు. అదే విధంగా ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్సైలకు పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలో వనమా అభివృద్ధి అద్భుతం

**- వనమాకు మేమంతా ఎల్లప్పుడు అండగా ఉంటాం**

*కొత్తగూడెం, జూలై 28 - ప్రభాతవార్త:* సీఎం కేసీఆర్ నాయకత్వంలో వనమా అభివృద్ధి అద్భుతం అని, వనమాకు ఎల్లప్పుడు తామంతా అండగా ఉంటామని జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వనమా అడ్డదారిలో ఎమ్మెల్యేగా కలేదని, ప్రజాస్వామ్యయుతంగా ప్రజల మద్దతు, ప్రజల మెజార్టీతో గెలిచిన వ్యక్తి అని అన్నారు. రిగ్గింగులు చేసో, దొంగ ఓట్లతో నెగ్గింది కాదన్నారు. చావైనా రేవైనా కేసీఆర్ నాయకత్వంలో వనమా వెంటే ఉంటామని, నియోజకవర్గం బీఆర్ఎస్ బాస్ వనమా వెంటే ఉంటామన్నారు. వనమాపై కేసు వేసిన వ్యక్తి స్థానిక సంస్థల ఎన్నికల్లో కానీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడినడ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధు ఎన్నికల్లో కానీ ఆయన




ఎలా వ్యవహరించాడో, ఎటువంటి వ్యతిరేక పాత్ర వహించాడో అందరికీ తెలుసునని, ముఖ్యంగా బీఆర్ఎస్ అధిష్టానానికి తెలుసన్నారు. ఓడిన తర్వాత నాలుగున్నర సంవత్సరాలు కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలను పట్టించుకోకుండా కోర్టుల్లో, ఇతర దేశాల్లో తిరుగుతూ కాలం గడిపిన వారు ఎవరో అందరికీ తెలుసన్నారు. దమ్ముంటే ప్రజా క్షేత్రంలో ప్రజలు ఓట్లతో గెలవాలని, వచ్చే ఎన్నికల్లో నీవు గెలిచి శభాష్ అనిపించుకోవాలని, తప్ప అడ్డదారిలో ఎమ్మెల్యే కావాలని కుట్రలు చేసుకోవడం అతి దారుణమన్నారు. కేవలం 1.36 ఎకరాల స్థలం బూచిగా చూపి 40 ఏళ్లుగా ప్రజా క్షేత్రంలో ఉన్న బలమైన బీసీ సామాజిక వర్గం నేతపై ఎందుకీకక్ష సాధింపు అని ప్రశ్నించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కొత్వాల శ్రీనివాసరావు, చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, బరపటి వాసుదేవరావు, ఎంపీపీలు బదావత్ శాంతిల, భూక్యా విజయలక్ష్మీ, మడివి సరస్వతి, భూక్యా సోనా, బత్తుల వీరయ్య, మండె వీరహన్మంతరావు, దామోదర్ యాదవ్, కూచిపూడి జగన్, సుజాతనగర్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పెద్దమళ్ల నరేంద్రప్రసాద్, చుంచుపల్లి రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు కరుణాకర్, బీఆర్ఎస్ నాయకులు రాజుగౌడ్, ఉమర్, కొట్టి వెంకటేశ్వర్లు, శ్రీరామూర్తి, ఎంపీటీసీలు కొల్లు పద్మ, సర్పంచ్‌లు బలరాం నాయక్, మహిపతి రామలింగం, శ్యాం ప్రసాద్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పునరుద్ధరణ, పునరావాస చర్యలు చేపట్టాలి

*కొత్తగూడెం, జూలై 28 - ప్రభాతవార్త:*



జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇండ్లు కోల్పోయిన పేదలకు పునరావాసం, గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ధ్వంసమైన రోడ్లు, డ్రైనేజీలు, కాల్వలను పునరుద్ధరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లాలో భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో భారీ వర్షాలు, వరదల మూలంగా రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు ధ్వంసమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రధాన రహదారులు సైతం కోతకు గురై రాకపోకలను తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ప్రత్యేక నిధులు మంజూరు చేసి పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధితులకు తక్షణ సహాయంగా రూ.25 వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు గృహలక్ష్మీ పథకం ద్వారా పక్కా గృహాలు నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## మారుమూల గ్రామాల్లో పర్యటించిన కోనేరు

*లక్ష్మీదేవిపల్లి, జూలై 28 - ప్రభాతవార్త:*



భారీ వర్షాల కారణంగా మండలంలోని మారుమూల గ్రామాలైన బంగారు చెలక, మైలారంలోని పలు గ్రామాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ పరిశీలించారు. పలు గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల అనేక కరెంట్ స్తంభాలు వర్షంలో నీళ్లలో కొట్టుకుపోవడం వల్ల పలు గ్రామాలకు గత మూడు రోజులుగా కరెంట్ లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ఫోన్‌లో విద్యుత్ సమస్యపై అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి శ్రీనివాస కుమార్, మండల అధ్యక్షుడు పైడిపల్లి రవీందర్, మాలోత్ గాంధీ, బీజేపీ నాయకులు మహేందర్‌రెడ్డి, నునావత్ శ్రీను, వెంకన్న, పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కోతకు గురైన రహదారిని పరిశీలించిన తాటి

*ములకలపల్లి, జూలై 28 ప్రభాతవార్త :* ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామం వద్ద మొర్రేడు వాగు ప్రవాహానికి కోతకు గురైన రోడ్డు, పంట పొలాలను మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పరిశీలించి జాయింట్ కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. వర్షాకాలం సమయంలో రోడ్లు, పంటపొలాలు నష్టపోకుండా వాగుకు వాల్ నిర్మించాలని సూచించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షఫీ, రైతులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసిన ఎంపీలు, ఎమ్మెల్యే

## - గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఎగ్జిట్ ఎంట్రీలు ఇవ్వండి
## -నియోజకవర్గంలోని నాలుగు లైన్ల రోడ్డుకు సెంట్రల్ లైటింగ్ నిధులు ఇవ్వండి



సత్తుపల్లి, జూలై 28, ప్రభాతవార్త: ఖమ్మం టూ దేవరపల్లి వరకు కేంద్ర ప్రభుత్వం చే నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) 163 కి. మీటర్ల దూరం నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణానికి నియోజకవర్గంలో ఎగ్జిట్ ఎంట్రీలు ఇవ్వాలని కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరిని ఢిల్లీలో ఖమ్మం ఎంపీలు బండి పార్థశారథిరెడ్డి, వద్దిరాజు రవి చంద్రలతో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు శుక్రవారం మర్యాధపూర్వకంగా కలిసి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తయిన తరువాత ప్రధాన ట్రాఫిక్ గ్రీనన ఫీల్డ్ హైవేకు రహదారి మళ్లించబడిన ఖమ్మం, అశ్వారావుపేట రహదారిని గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుసంధానం చేయబడిన ఖమ్మం, అశ్వారావుపేట రహదారిని గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుంసధానం చేసేందుకు సత్తుపల్లి నియోజకకవర్గ పరిధిలోని సరైన ఎగ్జిట్, ఎంట్రీ పాయింటు లేకపోవడంతో ఇబ్బంది కలుగుతుందని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కల్లూరు మండలం లింగాల వద్ద ( కల్లూరు -ఊటుకూరు రహదారిపై) మరియు వేంసూరు మండలం లింగపాలెం, వేంసూరు శివారు ( సత్తుపల్లి - విజయవాడ రహదారిపై ) ఎగ్జిట్ పాయింట్లు ఇవ్వాలని కోరారు. అదే విధంగా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని పినపాక నుండి తల్లాడ టౌన్ వరకు, కల్లూరు టౌన్, పెనుబల్లి నుండి లంకపల్లి వరకు, కిష్టారం వై జంక్షన్ వద్ద నుండి సత్తుపల్లి టౌన్ లిమిట్స్ వరకు, సత్తుపల్లి శివారు నుండి గంగారం వై . జంక్షన్ వరకు పోలీస్ శాఖ వారిచే 11 (బ్లాక్ స్పాట్లు) రోడ్డు ప్రమాద హెచ్చరికలుగా గుర్తించినందుకు సెంట్రల్ లైటింగ్‌తో 4 లైన్ల రోడ్లకు అనుమతులు, నిధులు మంజూరు చేయాలని గతంలో దరఖాస్తులను ఎంపి నామా నాగేశ్వరరావు, రాష్ట్ర మంత్రి వర్యులు వేముల ప్రశాంత్‌రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యల సిఫార్సుతో అందజేయగా, సదరు ప్రతిపాదనపై రిపోర్టును తెలపాలని హైదరాబాదు నేషనల్ హైవేస్ రీజనల్ ఆఫీసుకు ఢిల్లీ జాతీ య రహదారుల శాఖ నుండి ఆదేశాలు రాగా, అనుమతుల మంజూరుకు సానుకూలంగా తెలు పుతూ రిపోర్టును హైదరాబాదు నేషనల్ హైవేస్ రీజనల్ ఆఫీస్ వారు ఢిల్లీ జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్‌కు పంపాలని ప్రస్తుతం ఢిల్లీలో జాతీయ రహదారుల శాఖ వద్ద ఉన్న రిపోర్టును త్వరితగతిన పరిశీలన చేసి మంజూరుకు నిధు ల అనుమతులను మంజూరు చేయాలని మంత్రి నితిన్ గడ్కరికి వారు వినతిపత్రం అందజేశారు.

# ముంపు బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం





## - జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్

**ఖమ్మం, జూలై 28, ప్రభాతవార్త :** ముంపు బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్‌లతో కలిసి, మున్నేరు ముంపు ప్రాంతాలు పోలేపల్లి, కరుణగిరి లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులు పరిశీలించారు. భారీ వర్షాలు, వరదలకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి, బాదితులకు ప్రభుత్వం ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. పారిశుద్ధ్యం, క్రిమి కీటకాలు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముంపు బెడద పూర్తిగా తొలగేవరకు పునరావాస కేంద్రంలో ఉండాలని ముంపు బాధితులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అప్పారావు, ఖమ్మం రూరల్ ఎంపీపీ బెల్లం ఉమ, తహాశీల్దార్ సుమ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించిన రేగా



## - ప్రభుత్వం వరదబాధితులకు అండగా వుంటుంది

**అశ్వాపురం,జులై28,ప్రభాతవార్త:** మండలపరిధిలోని గోదావరి వరద ముంపు ప్రాంతాలలో శుక్రవారం ప్రభుత్వవిప్,బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించారు. ముందుగా మిట్టగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాసకేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలోని బాధితులతో మాట్లాడి,వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.బాధుతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని, వైద్యశిబిరం అన్నివేళలా అందుబాటులో వుండాలని, శానిటేషన్ చేపట్టాలని, విద్యుత్తు, తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముంపుబాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించారు. మిట్టగూడెం సమీపంలోని రథంగుట్ట వద్దగల మిషన్ భగీరథ నీటిశుద్ధి ప్లాంటును పరిశీలించారు.ప్లాంటులోని వాటర్ ఫిల్టర్ బెడ్‌లను,వాటర్ సంప్‌ను,పైప్‌లైన్లను నీటిని శుద్ధిచేసే ప్రక్రియను పరిశీలించారు.వాటర్ ట్యాంకుల నిర్వహణ గురించి మిషన్ భగీరథ గ్రిడ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి సురక్షిత తాగునీటిని అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.అనంతరం కుమ్మరిగూడెం సమీపంలోని మిషన్ భగీరథ ఇంటేక్‌వెల్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, మిట్టగూడెం అమ్మగారిపల్లి సర్పంచులు పర్శిక రాజమ్మ, పాయం భద్రయ్య, తహశీల్దార్ ఎం.ఎ రాజు, ఎంపీడీఓ వరప్రసాద్, ఎంపీఓ శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వాగులో తేలిన గాలీబ్‌పాషా మృతదేహం





చంద్రుగొండ, జూలై 28 - ప్రభాతవార్త: భార్యతో గొడవపడి గత బుధవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయిన గాలీబ్‌పాషా (32) వాగులో పడి మృతి చెందాడు. అతని మృతదేహం శుక్రవారం ఉదయం తిప్పనపల్లి బ్రిడ్జి వద్ద వాగులో తేలింది. సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన షేక్ గాలీబ్‌పాషా లారీ డ్రైవర్‌గా, మెకానిక్‌గా పనిచేస్తుంటాడు. మద్యం మత్తులో ఇంటికి వచ్చి తరచూ భార్య గౌసియా బేగంతో గొడవ పడుతుంటాడు. అదే విధంగా మూడు రోజుల క్రితం భార్యతో ఘర్షణ పడ్డ గాలీబ్ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అదే రోజు రాత్రి ఎనిమిది గంటల సమయంలో గాలీబ్‌పాషా ద్విచక్ర వాహనం, చెప్పులు ఉధృతంగా ప్రవహిస్తున్న సీతాయిగూడెం వాగొడ్డున ఉన్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో తండ్రి అక్బర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇదిలా ఉండగా తిప్పనపల్లి బ్రిడ్జి వద్ద చెట్టులో మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించి గాలీబ్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు శవాన్ని బయటకు తీసి గాలీబ్‌పాషాగా గుర్తించారు. కాగా గాలీబ్ ప్రమాదశాత్తు జరిగిందా, కావాలనే వాగులో పడ్డాడో తెలియడం లేదని, గాలీబ్ తండ్రి అక్బర్ ఆవేదన వ్యక్తం చేశాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

# గల్లంతైన మహిళ మృతదేహం లభ్యం

## -సీతమ్మ కుటుంబానికి తాటి పరామర్శ



ములకలపల్లి, జూలై 28 ప్రభాతవార్త : చావరాలవల్లి-కుమ్మరిపాడు వాగులో గల్లంతైన మహిళ కుంజా సీతమ్మ మృతదేహం 36 గంటల తర్వాత శుక్రవారం మండల పరిధిలోని మామిళ్లగూడెం ముత్యాలమ్మ గుడి సమీపంలో లభ్యమైంది. పాములేరు వాగు వద్ద స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఆమె మృతదేహాన్ని సీపీఐ రాష్ట్ర నాయకులు నరాటి ప్రసాద్, ఎంపీటీసీ కొర్రి భద్రం, పాయం బాబూరావులు పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం విపత్తు నిర్వహణ టీం మూడు రోజులైనా గల్లంతైన మహిళ ఆచూకీ కోసం ప్రయత్నం కూడా చేయలేదని, పేద గిరిజన మహిళ కాబట్టే నిర్లక్ష్యంతో వ్యవహరించారని ఆరోపించారు. సీతమ్మ కుటుంబానికి రూ.10లక్షలు పరిహారం అందించాలని ఎమ్మెల్యే మెచ్చా, కలెక్టర్‌లను వారు కోరారు.

## మాజీ ఎమ్మెల్యే తాటి పరామర్శ....

కుంజా సీతమ్మ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు శుక్రవారం ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి తనవంతుగా రూ.5వేల ఆర్థికసాయం అందించి తహాశీల్దార్‌తో ఫోన్లో మాట్లాడి ప్రభుత్వపరంగా అనినవిధాలుగా ఆదుకోవాలని కోరారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే బ్రిడ్జి పనులు ప్రారంభించి ఆదివాసీ ప్రజలకు మేలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, గ్రామస్థులు పాల్గొన్నారు.






# పునరావాస కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమీషనర్



**ముంపు బాధితులతో కలిసి బోజనం చేసిన కలెక్టర్, సీపీ**

**ఖమ్మం, జూలై 28, ప్రభాతవార్త :**
పునరావాస కేంద్రాల్లో ముంపు బాధితులకు భోజన, వసతి సౌకర్యంతో పాఉట అన్ని మౌళిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్, పోలీస్ కమీషనర్తో నయాబజార్ ప్రభుత్వ పాఠశాల, రామ్‌లీల ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా భోజనం, త్రాగునీరు,



వసతులు పరిశీలించి, ముంపు బాధితులతో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... భోజనం, సురక్షిత త్రాగునీరు అందించాలన్నారు. పారిశుద్ద్యం పాటించాలని, టాయిలెట్స్ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూడాలని, వ్యర్దాలు వెంట వెంటనే తొలగించాలని వారు అన్నారు. పునరావాస కేంద్రం పరిస్దితి చక్కబడే దాకా ఉంటుందని, ఇప్పుడే ఇండ్లకు వెళ్ళి ఇబ్బందులు పడవద్దని వారు అన్నారు. ఇండ్లలో క్రిమికీటకాలు, విష సర్పాలు చేరవచ్చని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలక్ట్రానిక్ పరికరాలు తడి ఉండగా ఆన్ చేయడం లాంటివి చేయవద్దని వారు అన్నారు. తీగలపై బట్టలు ఆరవేయడం చేయకూడదని, విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం నయాబజార్ ప్రభుత్వ పాటశాలలోని పునరావాస కేంద్రంలో కలెక్టర్, సీపీలు భోజనం మధ్యాహ్నాం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ రాధికగుప్తా, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అనుమతి లేదు అనడానికి ఖండిస్తున్నాం: పీడీఎస్‌యు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలోకి విద్యార్ధి సంఘల నాయకులకు మీడియాకు అనుమతి లేదు అనడాని ఖండిస్తున్నాము అని, ఖమ్మం జిల్లా కేంద్రం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో పీడీఎస్‌యు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీడీఎస్‌యు జిల్లా నాయకులు సాగర్ అన్నారు. మాట్లాడుతూ.. ప్రభుత్వ స్కూల్లు, కేజీబీవీ, మోడల్ స్కూల్‌లలోకి అనుమతి లేకుండా ఎవరిని రానివ్వొద్దని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీదేవసేన అదేశించారు. ఉన్నతాధికారుల పర్మిషన్ లేకుండా విద్యాసంస్థల పరిధిలో



ఫోటోలు, వీడియోలు తీయనియవద్దని స్పష్టం చేశారు. ఇటీవల డీఈవోలతో జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోనూ హెడ్మాస్టర్లకు డీఈఓలు సోషల్ మీడియా ప్రచారం చేయడమంటే ప్రభుత్వ పాఠశాలలోని వాళ్ళు చేస్తున్న అక్రమాలు, అవినీతిలు బయటపడుతాయి అనే ఆలోచనతో ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. దేవసేన కూడా బీఆర్ఎస్ కార్యకర్తలగా మాట్లాడడాం దూర్మార్గం అని అన్నారు. తక్షణమే దేవసేన తన మాటలను వెనుకకు తీసుకొని, ప్రభుత్వం విద్య సంస్థల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభు, అర్జున్, ఆర్కె తదితరులు పాల్గొన్నారు.

## గోపా జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**





జిల్లా గోపా జనరల్ బాడీ సమావేశము బీసీ భవన్, ఖమ్మంలో జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర గోపా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ హాజరై రాష్ట్ర గోపా ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. గోపా జిల్లా అధ్యక్షులుగా గుడిద శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మరికంటి వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారిగా కప్పల మధు గౌడ్, వైస్ ప్రెసిడెంట్‌లుగా డాక్టర్ గోపగాని సురేంద్ర గౌడ్, ఎం.ప్రసాద్ గౌడ్, తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్, బలగాని శ్రీనివాస్ గౌడ్, కంటే చెన్నారావు గౌడ్, రంగు భాగ్యలక్ష్మి గౌడ్, అలువాల నారాయణ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కొండ వెంకట్ గౌడ్, సంయుక్త కార్యదర్శిలుగా పోతగాని వెంకన్న గౌడ్, మద్దెల లక్ష్మణ్, మందా ప్రసాద్, బోడ పట్ల వీరబాబు, డాక్టర్ పోట్లపల్లి కిషోర, వీ.ఝాన్సీ, ఈసీ సభ్యులుగా వెంకటాద్రి గౌడ్, చంద్రశేఖర్, అధ్యక్షులుగా డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, కన్వీనర్‌గా మార్కం లింగయ్యలను ఎన్నుకోవడం జరిగింది.



## వరద బాధితులకు వద్దిరాజు సేవా సమితి సాయం



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో మున్నేరు వరద నీటి ప్రవాహానికి నిరాశ్రయులైన బాధితులను వద్దిరాజు సేవా సమితి ఆధ్వర్యంలో ఆదుకున్నారు. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆదేశాల మేరకు ఆయన అభిమానులు శుక్రవారం 48వ డివిజన్‌లో సుమారు 100 మంది బాధిత కటుంబాలకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం అందజేశారు. స్థానిక కార్పొరేటర్ తోట గోవిందమ్మ, మాజీ కార్పొరేటర్ తోట రామారావు సమక్షంలో రవిచంద్ర అభిమానులు బాధిత కటుంబాలను కలిసి వారికి ధైర్యం చెప్పి బియ్యం బస్తాలు అందజేశారు. ఎంపీ రవిచంద్ర ఎల్లప్పుడూ పేదలను ఆదుకోవడంలో ముందుంటారని, ఆయన సూచన మేరకు తాము బియ్యం పంపిణీ చేశామని వద్దిరాజు సేవా సమితి బాధ్యులు తెలిపారు.

## 15ఏళ్ళ ప్రాయంలోనే ఐఐటీ సీటు సాధించిన ఖమ్మం విద్యార్ధిని సాన్ సియ

**ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త :**



15ఏల్ళ ప్రాయంలోనే ఐఐటీ సీటు సాధించింది. ఖమ్మం నగరానికి చెందిన విద్యార్ధిని సాన్‌సియ, ఐఐటీ నె కలగా పెట్టుకొని పట్టుదలతో సొంతం చేసుకుంది. ఖమ్మం పట్టణ ఎస్పీ ఆఫీస్ రోడ్డుకు చెందిన సాన్‌సియ ఈతకోట 7వ తరగతి నుంచే పట్టు వదలకుండ సాధించాలన్న సంకల్పంతో తన ఆశయాన్ని దృష్టిలో పెట్టుకుని అందరి మన్ననలు పొందుతుంది. టాప్ 7వ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ ఉన్న ఐఐటీ గౌహతిలో స్దానం సంపాధించుకున్నది. బావితరాలకు ఆదర్శవంతంగా వయస్సుతో సంబందం లేకుండా నిరూఇపంచిన విద్యార్ధిని సాన్‌సియ ఈతకోటను పలువురు అభినందించారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఎడతెరిపి లేకుండా కురిసిన వానల వల్ల శుక్రవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 47వ డివిజన్ నుంచి కంటి నగర్, బొక్కలగడ్డ ప్రాంతాల్లో మున్నేరు వరదతో నీటిమయమైంది. ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టడం జరిగింది. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాటేటి నాగేశ్వరరావు ఎప్పటికప్పుడు నీటిమయమైన ప్రాంతాల్లో పరిశీలిస్తూ వారికి తగు సహాయక చర్యలను అధికారులతో మాట్లాడి చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ మల్లేశ్వరి, నాయకులు మాటేటి కిరణ్, మోటే కుమార్, మల్లేశం, జాని, డివిజన్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పువ్వాడను మర్యాదపూర్వకంగా కలిసిన జేసీలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
జిల్లాలో నూతన బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్లు అభిలాష అభినవవ్(లోకల్ బాడీస్), మధుసూదన్ నాయక్(రెవెన్యూ)లు శుక్రవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ని వీడీఓస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మున్నేరు వరద పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు అ్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా అధికారులు, సిబ్బంది తమ కార్యస్థానాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వరద సహాయక చర్యలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రజలలకు అవసరం అయ్యే సేవలు అందించాలన్నారు.






## నిత్యావసర సరుకులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :*



మణుగూరు, పినపాక మండలాల్లోని లోతట్టు ప్రాంతాల్లో దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ పర్యటించి వర్షానికి ఇండ్లు మునిగిన, నేలమట్టమైన నిరాశ్రయులకు శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నిరంతరంగా ట్రస్ట్ సేవలు కొనసాగించడం జరుగుతుందని, ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా సంప్రదించవచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీ గ్రామంలో హెల్త్‌క్యాంప్

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని మారుమూల వలస ఆదివాసీ గ్రామం పెద్దిపల్లి నందు శుక్రవారం హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు నిర్వహించారు. తొలుత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, పుష్పరాణి, రాంప్రసాద్, శైలజ, హిమబిందు, అరుణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :*

మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మండలంలోని గొల్లకొత్తూరు మండల పరిషత్ పాఠశాల నందు హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రెటరీ మీరాహుస్సేన్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



**- నిత్యావసరాలు పంపిణీ...:** మండలంలోని పగిడేరు గ్రామంలో వర్షాలకు ఇల్లు కూలిపోయిన తాటి సమ్మక్క అనే మహిళకు మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రెటరీ మీరాహుస్సేన్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, అడబాల నాగేశ్వరరావు, తాటి బాబూరావు, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రానికి ముంపు గ్రామాల ప్రజలు

### - ముంపు గ్రామాల్లో పర్యటించిన అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :*



గోదావరి ఉధృతంగా ప్రవహిస్తూ వరద పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి చినరావిగూడెం ఎస్టీకాలనీ వాసులను అధికారులు తరలించారు. మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు, సీఐ ముత్యం రమేష్, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావులు శుక్రవారం గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులను ప్రత్యేకంగా ట్రాక్టర్లలో పునరావాస కేంద్రానికి తీసుకువచ్చారు. చినరావిగూడెం ఎస్టీ కాలనీ నుంచి 52మందిని పునరావాస కేంద్రానికి తరలించినట్లు తహశీల్దార్ కె.నాగరాజు తెలిపారు. ఇప్పటివరకు పునరావాస కేంద్రంలో 252మంది ఉన్నట్లు, అవసరమైన అన్ని వసతులు కల్పించినట్లు ఆయన తెలిపారు. మిషన్‌భగీరథ డీఈ బ్రహ్మదేవ్, ఎంపీవో వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్ స్పాట్ అడ్మిషన్లు వాయిదా

### - మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :*



భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో జరగవలసిన పాలిసెట్-2023 స్పాట్ అడ్మిషన్లు వాయిదా వేసినట్లు మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 28న జరగాల్సిన పాలిసెట్ స్పాట్ అడ్మిషన్లు వచ్చేనెల 1వ తేదీకి వాయిదా వేయడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ అప్లికేషన్ల స్వీకరణ గడువుతేదీ ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని ఆయన తెలిపారు.

## వరదబాధిలకు ఆదర్శ సేవా ట్రస్ట్ ఆర్థిక సాహాయం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండలంలో గత నాలుగురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న బారీవర్షాలకు వరదలకారణంగా పలు గ్రామాలు నీటమనిగిన విషయం తెలిసిందే.నిరాశ్రయులన తాటిగూడెం గ్రామానికి చెందిన పలు కుటుంబాలకు శుక్రవారంఆదర్శసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ ట్రస్ట్ చైర్మన్ జాడి రామనాథం,శ్రీదేవిలు కొంత ఆర్థికసహాయం, నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో దుర్గం ప్రేమ్‌కుమార్, ధనలక్ష్మి, జ్యోతి, దినేష్,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవతాదృక్పధంతో విధుల్లోచేరిన పంచాయతీ కార్మికులు

*అశ్వాపురం,జూలై28,ప్రభాతవార్త*

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం గత 20రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మెచేస్తున్న పంచాయతీ కార్మికులు రా ష్ట్రం అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు,గోదావరి వరదలకు,ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా ప్రజలు ఇబ్బందులు పడొద్దనే మానవతాదృక్పదంతో ఆలోచించి శుక్రవారం నుండి విధులలో చేరనున్నట్లు తెలిపారు.అందులో భాగంగా మండలంలోని 24గ్రామపంచాయతీల కార్మికులు విధులకు హాజరైనారు.

## ముంపు ప్రాంతాలు పరిశీలన

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండలంలో గత నాలుగురోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు ముంపునకు గురైన ప్రాంతాలను కాంగ్రెస్‌పార్టీ నాయకులు శుక్రవారం తాటిగూడెం, కరకగూడెం, వెంకటరావుపురం, రఘునాథపలెం,బర్లగూడెం,నర్సంపేట కాలనిలలో పర్యటించి అక్కడి పరిస్తితులను పరిశీలించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్ మాట్లాడుతూ వరదలవలన మండలంలో అనేక మంది అనేక విధాలుగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే స్పదించి వారిని ఆదుకోవాలని కోరారు.అలాగే ఇలాంటి పరిస్థితులు పనరావృత్తం కాకుండా శాశ్వత పరిష్కార మార్గాలను ఆలోచించాలన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనావేసి వారికి తగిన న్యాయం జరిగేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమలం భట్టుపల్లి సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు,కునుసోత్‌సాగర్.నాగబండి వెంకటేవ్వర్లు తధితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్నవారిని పరామర్శించిన రేగా

*అశ్వాపురం,జూలై28,ప్రభాతవార్త.*



మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని శుక్రవారం ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పరామర్శించారు. చింతిర్యాల గ్రామంలో చల్ల రాజమౌళి,యెక్కటి సత్యనారాయణరెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.బట్టీలగుంపు పంచాయతీలోని బట్టిగూడెంలో ఇల్లుకూలిన ఈసవల్లి కన్నయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ కేసులో విచారణకు కోర్టు ఆదేశం

*అశ్వాపురం,జూలై28,ప్రభాతవార్త.*

మండలకేంద్రంలోని గౌతమీనగర్‌లో నివాసంవుంటున్న సోమదుల వెంకటేశ్వర్లు,నక్కా వినయ్‌సాగర్ భారజల కర్మాగారంలో 30యేండ్లుగా ఉద్యోగంచేస్తూ మంచి స్నేహితులుగా కొనసాగుతున్నారు.ఇరువురి భాగస్వామ్యంలో ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలం గంధపల్లిలో సర్వేనెంబర్ 59లో జాగర్లమూడి శ్రీకాంత్ వద్ద ఎకరం భూమి కొనుగోలు చేశారు.కొంతకాలం తర్వాత వినయ్‌సాగర్ తనకు తెలియకుండా మా దంపతుల సంతకాలు ఫోర్జరీచేసి 2011లో భూమిని విక్రయించాడని సోమదుల వెంకటేశ్వర్లు మణుగూరు కోర్టులో ప్రైవేటు పిటిషన్ దాఖలు చేశాడు.పిటిషన్‌ను స్వీకరించిన కోర్టు ఫోర్జరీ కేసులో వినయ్‌సాగర్‌పై ఐపీసి సెక్షన్ 156(3)సిఆర్‌పిసి అండర్ సెక్షన్ 420.463,406,294(బి)రెడ్‌విత్ 34ప్రకారం విచారణ చేపట్టాని అశ్వాపురం ఎస్‌హెచ్‌ఒకు కోర్టు ఆదేశాలు జారీచేసింది.

## ఇరవెండి మీదుగా భద్రాచలం రాకపోకలకు అంతరాయం

*అశ్వాపురం,జూలై28,ప్రభాతవార్త.*

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం శుక్రవారం సాయంత్రానికి రెండవ ప్రమాద హెచ్చరికతో 51.4అడుగులు ప్రవహిస్తున్నందున మండలపరిధిలోని రామచంద్రాపురం స్టేటివద్ద వున్న కడియాలబుడ్డి వాగుద్వారా గోదావరి వరదనీరు రహదారిపైకి రావడంతో మొండికుంట నుండి ఇరవెండి మీదుగా భద్రాచలం వెళ్ళే బస్సులు వాహనాలను పోలీసులు నిలిపివేశారు.దీంతో భద్రాచలం వెళ్ళే బస్సులు వాహనాలను మొండికుంట నుండి భద్రాచలం క్రాస్‌రోడ్డు మీదుగా మళ్ళించారు.




# వరద ముంపు కుటుంబాలను ఆదుకోవాలి : మధు

*గుండాల, జులై 28 (ప్రభాతవార్త) :*
భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురైన కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, జడ్పిటిసి రామక్క, ఎంపిపి ముక్తి సత్యంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కిన్నెరసాని ఉగ్రరూపందాల్చడంతో ఇతర వాగులు సైతం ప్రమాదస్థాయిని మించి ప్రవమించడంతో మండలంలోని ముత్తాపురం, సాయనపల్లి, దామరతోగు, మామకన్ను, నర్సాపురం తదితర గ్రామాల్లో ఇళ్ళలోకి రాత్రివేళలో ఒక్కసారిగా వరద రావడంతో సర్వం కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే



ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రైతులు వేసిన ప్రత్తి, మొక్కజొన్న పంటలు వందల ఎకరాల్లో వరద ఉధృతికి కొట్టుక పోయాయని అంతే కాకుండా పశువులు మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేసారు. రైతులు వేసుకున్న విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వమే మరమ్మత్తులు చేయించాలని వర్షాలకు ఇళ్ళు కూలిపోయిన కుటుంబాలకు డబుల్‌బెడ్రూం ఇళ్ళు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వరదల కారణంగా తెగిపోయిన రోడ్లను



యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేసారు. అనంతరం గుండాలలో ముంపు ప్రాంతాలను సందర్శనకు వచ్చిన ఐటిడిఏ పిఓ ప్రతిజ్ఞజైన్‌కు పలుడిమాండ్స్‌తో కూడిన మెమోరండాన్ని అందించారు. ఈ సమావేశంలో గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, ఊకె బాబు, అజ్గర్, ఈసం కృష్ణ, గడ్డం లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు సబ్ డివిజన్లో పర్యటించిన మల్టీజోన్-I ఐజి

*ఇల్లెందు, (ప్రభాతవార్త) :*
ఇల్లెందు పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలోని ఇల్లెందు, గుండాల, కొమరారం (కాచనపల్లి) పోలీస్‌స్టేషన్లను మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జీతో కలిసి గుండాల, కొమరారం (కాచనపల్లి) పోలీస్‌స్టేషన్లను సందర్శించారు. మూడు పోలీస్‌స్టేషన్ల పరిధిలో కురుస్తున్న వర్షాలకు వరద ప్రభావిత ప్రాంతాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.



వరద ముంపు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ వరద ముంపుకు గురైన బాధితులకు సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. గుండాల మండలం ముత్తాపురంలో వరదల్లో చిక్కుకున్న 12 మందిని కాపాడిన ఐదుగురు ఈతగాళ్లను ఐజీ అభినందించి నగదు రివార్డును అందించారు. కార్యక్రమంలో ఇల్లెందు డీఎస్‌పి రమణమూర్తి, ఇల్లెందు సీఐ కరుణాకర్, గుండాల సీఐ రవీందర్, గుండాల ఎస్ఐ రాజశేఖర్, కొమరారం ఎస్సై గిరిధర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనలపై ప్రభుత్వం స్పందించాలి

*ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త) :*
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశంతోనే గత మూడు నెలలుగా మణిపూర్లో దాడులు, హత్యాకాండలు కొనసాగుతున్నాయని ప్రభుత్వం అందించిన ఆయుదాలతోనే ఆదివాసీలపై అత్యాకాండ కొనసాగుతుందని సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ ఖమ్మం-వరంగల్ జిల్లాల ఏరియా కమిటీ నాయకుడు జె.సీతారామయ్య తెలిపారు. మణిపూర్ దాడులకు నిరవసనగా ఇల్లెందులో శుక్రవారం న్యూడెమొక్రసీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి జగదాంబ సెంటర్లో బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి రాసుద్దీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పోరేట్ అధిపతులకు మణిపూర్ సంపదను కట్టబెట్టేందుకు అడ్డుగా ఉన్నందనే వారిని భయభ్రాంతులకు గురిచేసి తరిమివేయాలని ఆదివాసీలపై దాడులు



కొనసాగుతున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు బయ్యా వరప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, పి.లింగయ్య, బియ్యాని కాంతారావు, రాజు, మహేందర్, సమ్మయ్య, సంపత్, కనకయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

## ముదిగొండ భూ పోరాట యోధులకు నివాళులు

*ఇల్లెందు, (ప్రభాతవార్త) :*
ముదిగొండ భూ పోరాట యోధుల 16 వర్ధంతి సందర్భంగా ఇల్లెందులోని ఏలూరి భవన్‌లో శుక్రవారం సీపీఎం నాయకులు నివాళులర్పించారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాములో సీపీఎం పార్టీ రాష్ట్ర వ్యాపితంగా పేదలకు ఇళ్ల లేని కారణంగా ఇళ్ళ, ఇళ్ల స్థలాలు కావాలని ఉద్యమం చేశామని సీపీఎం మండల కార్యదర్శి అబ్దుల్ నబి తెలిపారు. ఈ సందర్భంగా నిరసన నిరాహార దీక్షలు రాష్ట్రం మొత్తం కొనసాగుతుండగా, ముదిగొండలో దీక్షా శిబిరాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశంలో పోలీసులు అత్యంత క్రూరంగా కాల్పులు జరిపారని, ఆ కాల్పుల్లో 7గురు పోరాట యోధులు అసువులు బాసారని తెలిపారు. ఆ ఉద్యమం దేశ వ్యాపితంగా పెద్ద చర్చకు దారి తీసి



ప్రభుత్వం దిగివచ్చి ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ చేసిందని తెలిపారు. కార్యక్రమంలో మన్యం మోహన్‌రావు, సర్వన్, కుమార్, మాదారపు వెంకటేశ్వర్లు, ఎం.వీరయ్య, ఎల్కపల్లి శ్రీనివాస్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# వరద ఉధృతి తగ్గాలని పూజలు చేసిన ఎంపి

*మహబూబాబాద్, జూలై28, (ప్రభాతవార్త)*
భారీ వర్షాలు కురువడంతో వరద ఉధృతి పెరిగినందున మున్సిపాలిటి పరిధిలోని జమాండ్ల పల్లి బ్రిడ్జి వద్ద మున్నేరు వాగులో ఎంపి మాలోతు కవిత వరద ఉధృతి తగ్గాలని శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్తల వల్ల జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం జరుగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నామన్నారు. భగవంతుని దయ వలన మానుకోట ప్రజలు సుభిక్షంగా సంతోషంగా ఉన్నారన్నారు. ఇంకా రెండు మూడు రోజులు వర్షాలు ఉన్నాయని వతావరణ కేంద్రం సూచించడంతో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. జిల్లాలోని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులకు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీచేశామన్నారు.



## వరద ముంపు బాధితులకు నిత్యావసరాల పంపిణీ



*గుండాల, జులై 28 (ప్రభాతవార్త) :*
గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకారణంగా ముత్తాపురం గ్రామంలో వరదముంపు బాధితులకు మానాల భద్రయ్య, శాంతమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు నారాయణమూర్తి, వెంకటేశ్వర్లు, వీరన్న, ప్రభాకర్ లు నిత్యావసరాలు పంపిణీ చేసారు. బియ్యం, బట్టలు, నిత్యావసర సరుకులు 45 కుటుంబాలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంపిపి ముక్తి సత్యం పాల్గొని మాట్లాడుతూ ప్రముఖ వ్యాపారవేత్త మానాల భద్రయ్య కుమారులు వరద బాధితుల స్థితిగతులుచూసి చెలించి సుమారు లక్షరూపాయలు విలువచేసే నిత్యావసరాలు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తాపురం సర్పంచ్ పూనెం సమ్మయ్య, తసీల్‌దార్ నాగదివ్య, ఎన్‌డి రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, ఎస్పై కిన్నెర రాజశేఖర్, మానాల సతీష్, ప్రణీత్, అప్పారావు, నాగరాజు, గ్రామ పెద్దలు ముక్తి ముత్తయ్య, నర్సయ్య, రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో చిక్కుకున్న 12 మందిని కాపాడిన యువకుల సాహసం మరువలేనిది : ఐజి



*గుండాల, జులై 28 (ప్రభాతవార్త) :*
మండలంలోని ముత్తాపురం గ్రామంలో వరదల్లో చిక్కుకున్న 12 మందిని కాపాడిన 5 గురు యువకులను మల్టీజోన్ – 1 ఐజి చెంద్రశేఖర్‌రెడ్డి అభినందించి నగదు రివార్డును అందజేసారు. జిల్లా యస్‌పి వినీత్‌జితో కలిసి కొమరారం, గుండాల పోలీస్ స్టేషన్‌లను శుక్రవారం సందర్శించారు. ఈ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో వరద ముంపు ప్రాంతాలను సందర్శించారు. అన్నిశాఖల అధికార్లతో సమన్వయంతో పనిచేయాలని వరద ముంపుకు గురైన వారికి సహాయసహకారాలు అందించాలని తెలిపారు. ఈ పర్యటనలో ఇల్లెందు డియస్‌పి రమణమూర్తి, ఇల్లెందు సిఐ కరుణాకర్, గుండాల సిఐ, యస్ఐ రవీందర్, రాజశేఖర్ కొమరారం యస్ఐ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడు మొహర్రం సంస్మరణ సభ

*ఇల్లెందు, (ప్రభాతవార్త) :*
సింగరేణి ఇల్లెందు 24 ఏరియాలో మొహర్రం నాడు స్ట్రట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో మరిణించిన అధికారులు, కార్మికుల జ్ఞాపకార్థం మొహర్రం నాడు స్థానిక 24 ఏరియాలో గల స్మృతివనం సమాధుల వద్ద సస్మరణ సభ నిర్వహించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, కార్మిక నాయకులు అధిక సంఖ్యలో సంస్మరణ సభలో పాల్గొనాలని జీఎం తెలిపారు.

## మరమత్తు పనులు చేపట్టాలి

*మహబూబాబాద్, జూలై28, (ప్రభాతవార్త)*
భారీ వర్షాలకు వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్, తదితర వాటికి తక్షణమే మరామత్తు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాలకు వచ్చిన వరదల వల్ల ఏర్పడిన అంతరాయ పనులకు తక్షణం మరామత్తులు చేపట్టి పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే బురదజల్లే ప్రయత్నం:ఎంపిపి

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కావాలని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి బిసి గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ నిన్న కొంతమంది కాంగ్రెస్ నాయకులు పాఠశాలలో ఎటువంటి పర్మిషన్ లేకుండా తిరుగుతూ, ఫోటోలు తీస్తూ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి అన్నం



బాలేదు అని తప్పుడు సమాచారాన్ని చెప్పించి కేవలం బిఆర్ఎస్ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేశారని ఆరోపించారు. వారు చెప్పినట్లు ఇక్కడ అన్నంలో పురుగులు లేవని, కూరగాయలు అన్నీ చాలా బాగున్నాయని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు నిన్న ఈ పాఠశాలపై చేసిన ఆరోపణలు అన్నీ కూడా అవాస్తవం అని విద్యార్థులకు గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నేడు నాణ్యమైన విద్య, సౌకర్యాలు బిఆర్ఎస్ ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ ప్రకాషరావు, టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, మందపాటి మోహన్‌రెడ్డి, వెంకటేశ్వరావు తదితరులు ఉన్నారు.

## కబడ్డీ ఆడుతూ జిపి కార్మికుల నిరసన



**అశ్వారావుపేట రూరల్, జూలై 28 ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన సమ్మెలో భాగంగా శుక్రవారం కబడ్డీ ఆడుతూ తమన నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ 23 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు తమ హక్కులను సాధించుకునేందుకు పోరాటాలను మరింత ఉదృతం చేయనున్నట్లు తెలిపారు. కాగా సమ్మెలో ఉన్న కార్మికులకు రైతు నాయకులు ఆలపాటి రాము మద్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు యాదగిరి వెంకటప్పయ్య, కేశుపాక నర్సింహా, కామేశ్వరావు, అప్పన్న, మురళి, నాగేంద్ర, నందు, వరలక్ష్మి, ధనమ్మ, అలివేలు, రమాదేవి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంపాడులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



**అశ్వారావుపేట రూరల్, జూలై 28 ప్రభాతవార్త:**
మండలంలోని గుమ్మడవల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారిని డాక్టర్ మధులిక ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి చిరు వ్యాధులతో బాధపడుతున్న 36 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. అదే విధంగా ఐదుగురు జ్వర పీడితులను గుర్తించి ఆర్‌డిటి కిట్‌ల ద్వారా పరీక్షలు చేశారు. అనంతరం గృహ సందర్శన చేసి ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. గృహ సముదాయాల్లో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడి పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి దుర్గమ్మ, హెచ్ఎస్ పి కృష్ణయ్య, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, ఎఎన్ఎం శాంతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణనష్టం జరుగకుండా చూడాలి: ఎంపి కవిత

**మరిపెడ, జూలై28, ప్రభాతవార్త**
గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ప్రాణనష్టం జరుగకుండా చూడాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెం శివారు ఆకేరువాగుపై ప్రవహిస్తున్న వాగు ఉధృతిని స్థానిక అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు అత్యవసరమైతే తప్పా రోడ్లమీదకు రావోద్దన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా స్తానిక అధికారులకు పోన్ ద్వారాగాని, టోల్‌ఫ్రీ ద్వారాగాని, స్వయంగా గాని సంప్రదించాలని తెలిపారు. ముంపు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటిసి తేజావత్ శారధరవీందర్, మాజీ ఎంపిపి గుగులోతు వెంకన్న, సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

**అశ్వారావుపేట రూరల్, జూలై 28 ప్రభాతవార్త:**



చిట్టితల్లి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అనాధ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈనెల 23న భద్రాచలం రోడ్‌లో అనారోగ్యంతో పడిపోయి ఉన్న అనాధను ప్రభుత్వ వైద్యశాలలో చిట్టితల్లి అంబులెన్స్ ద్వారా చేర్పించగా రెండు రోజుల తరువాత అతను మరణించాడు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచి అన్ని గ్రూపులకు సమాచారం ఇచ్చినా ఎవరూ రాకపోవడంతో పోలీస్ వారు పంచనామా నిర్వహించి చిట్టితల్లి సేవా సమితికి సమాచారం ఇచ్చారు. దీంతో సేవా సమితి వ్యవస్థాపకులు మనుగొండ వెంకటముత్యం స్వంత ఖర్చులతో అనాధ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, ఇఒ హరికృష్ణ, బాజీ, సురేష్, సాయి, రఘురాం, సుజిత్, బన్నీ, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతల ఆరోపణలు అవాస్తవం




**అశ్వారావుపేట టౌన్, జూలై 28 ప్రభాతవార్త:**
బిసి గురుకుల పాఠశాల విషయంలో కాంగ్రెస్ మహిళ నేతలపై బిఆర్ఎస్ నేతల ఆరోపణలు అవాస్తవమని ఎంపిటిసి వేముల భారతి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో మహిళా నాయకులు మాట్లాడుతూ బిసి హాస్టల్‌ను సందర్శించి అక్కడ విద్యార్థులు పడుతున్న సమస్యలు బయట పెట్టడాన్ని జీర్ణించుకోలేక వాటిని కప్పిపుచ్చుకునేందుకు బిఆర్ఎస్ నాయకులు మాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే బిసి హాస్టల్‌లో గల సమస్యలు పరిష్కరించాలని, ఒక విద్యార్థికి రూ.1లక్ష ఖర్చు పెడుతున్నట్లు చెబుతున్న మాటలు చేతల్లో చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు వేముల భారతి, సత్యవతి తిరుమల, ఎస్సీ నాయకురాలు మరియమ్మ, చల్ల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన


**అశ్వారావుపేట రూరల్, జూలై 28 ప్రభాతవార్త**



వర్షాలతో గుంతలమయంగా ఉన్న రోడ్లలో నీటిపై వరినాట్లు వేసి తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం నిరసన తెలిపారు. మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో రహదారులు కోతకు గురై రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఈ క్రమంలో ప్రజల ఇబ్బందిని తెలియపర్చే విధంగా టిడిపి నియోజకవర్గ నాయకులు కాట్రం స్వామిదొర గుంతల్లో విరినాట్లు వేశారు. వెంటనే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నార్లపాటి శ్రీను, వెంకటేశ్వరావు, తుమ్మల నాగేశ్వరావు, హుస్సేన్, వెంకన్న, అనపర్తి శ్రీను, రామకృష్ణ, బ్రహ్మేంద్ర పాల్గొన్నారు.




## మురుగునీరు నిల్వలను తొలగించండి



**దమ్మపేటరూరల్,జులై 28 ప్రభాతవార్త :**
వర్షాకాలంలో మన ఇండ్ల పరిసర ప్రాంతాలలో మురుగునటీ నిల్వలు, చెత్తా చెదారం, వృధాగా ఉన్న పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని , డెంగ్యూ వంటి ప్రమాదకర వ్యాధులనుండి కాపాడుకోవాలని యంపివో రామారావు కోరారు. శుక్రవారం డ్రైడే సందర్భంగా పలు పంచాయితీలలో ఇండ్లను పరిశీలించారు. ఇండ్ల యజమానులకు వర్షాకాల సూచనలు,ం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. వర్షపునీటితో నిల్వ ఉంచిన కొబ్బరి చిప్పలను, పాత టైర్లలో ఉన్న నీటిని, కొబ్బరిబొండాలలో ,ఖాళీ తొట్లలో ,చిన్న చిన్న బకెట్లలో నిల్వయున్న నీటిని తొలగించాలని కోరారు. వాటి వలన సన్నని దోమలు చేరి, తర్వాత క్రమేపిఅవి విషజ్వరాలు సోకడానికి పరోక్షంగా దోహదం చేస్తాయన్నారు.సాయంత్రం సమయంలో 5 నుండి 6 గంటల ప్రాంతంలో దోమకాటుకు గురవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయితీలలో పారిశుధ్య పనుల కొరత ఉన్నట్లైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల బారీన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, మరి కొందరికి సహాయకారిగా ఉండాలని కోరారు. పంచాయితీ కార్యవర్గ సభ్యులు,కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## అంబేద్కర్ విగ్రహానికి జిపి కార్మికుల వినతి



**దమ్మపేట, జూలై 28 ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సమస్యలతో కూడిన వినతిపత్రం ఉంచారు. కార్మికులు చేపట్టిన సమ్మె 23వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ తాము ఇన్నిరోజులుగా సమ్మెచేస్తున్నప్పటికి ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరిస్తుందని అన్నారు. మేము ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అత్యవసర సేవలైన త్రాగునీటి సౌకర్యాన్ని ప్రజలకు కల్పించుకుంటూ సమ్మెచేస్తున్నా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని జిపి కార్మికులను చిన్నచూపు చూస్తుందని అన్నారు. కార్మికుల ఆగ్రహానికి రేపు వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వ పతనం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంకి ప్రభాకర్, గొర్రెపాటి బసవయ్య పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వలేకుండా చర్యలు

**అశ్వారావుపేట రూరల్, జూలై 28 ప్రభాతవార్త:**



గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు పడుతున్న క్రమంలో లోతట్టు ప్రాంతాలకు భారీగా వరద నీరు చేరుకుంటుంది. ఈక్రమంలో గృహ సముదాయాల్లోకి వర్షపు నీరు చేరకుండా మేజర్ పంచాయతీ చర్యలు చేపట్టింది. శుక్రవారం జెసిబి సహాయంతో నీరు నిల్వ ఉండే ప్రాంతాలల కాలువలు తీయించి నీరు నిల్వలేకుండా చేశారు. అదే విధంగా కోతమిషన్ బజార్‌లో పందులు చనిపోయి దుర్వాసన వస్తుండగా పంచాయతీకి తెలపడంతో సర్పంచ్ అట్టం రమ్య, ఇఒ హరికృష్ణ, వార్డు సభ్యులు పమిడి లక్ష్మణరావు, ఉదయ్‌ల ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో వాటిని పూడ్చిపెట్టారు.

# సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడకుండా చర్యలను చేపట్టండి

## - వ్యాధులపై అవగాహన కల్పించి చైతన్య పరచండి...-దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్ నిర్వహించండి....




కామేపల్లి, జూలై 28 (ప్రభాతవార్త):

వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగానే తగు చర్యలను చేపట్టాలని ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ నెల్లూరి చందన, ఎంపీవో జీవీఎస్, ఏపీఎం కట్టా సురేంద్రబాబులు కోరారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఇంటింటా ప్రచారం నిర్వహించి వ్యాధుల భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని కోరారు. పంచాయితీ స్థాయిలో అందు కొరకు వార్డు కమిటీలను కూడా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వాటర్ ట్యాంకులు, గేట్ వాల్స్ ను శుభ్రపరచాలని కోరారు. ఖాళీ స్థలాలలో చెత్తాచెదారం లేకుండా శుభ్రపరచాలని అన్నారు. నీటి నిల్వలను తొలగించాలని, దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ ను నిల్వ నీటి గుంటల్లో విడుదల చేయాలని కోరారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి వేయాలని, డ్రైడే కార్యక్రమాలను అందరి భాగ్యస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ముమ్మరంగా క్లోరినేషన్ పనులను చేపట్టాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ హ్యాండ్ స్ప్రేళ్ళను కూడా వినియోగించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్కేపురం సర్పంచ్ జరుపల రామారావు, ముచ్చర్ల సర్పంచ్ జె.లూసీ, మిషన్ భగీరథ వర్క్ ఇన్స్‌పెక్టర్ బి. అంజం రాజు, రమేష్, మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు, సెర్ప్ సీసీ కట్టి కోల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన అలవచ్చుకోవాలి..



కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త

: కామేపల్లి మండలంలో ప్రస్తుతం కురిసిన వర్షాలకు పత్తి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు మండల వ్యవసాయ అధికారి భూక్యా తారాదేవి వివరించారు. శుక్రవారం మండలంలో ముమ్మరంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పత్తి పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం పత్తి పెరుగుదల దశలో ఉంది. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పంట నుండి పత్తి మురుగు నీటిని తీసివేయాలని, పత్తిలో నీటిని బయటకు పంపిన తర్వాత పసుపు రంగుగా మారిన పంటను సాధారణ స్థాయికి తీసుకురావడానికి మొక్క వయస్సును బట్టి 5-10గ్రాముల పోటాషియం నైట్రేట్ (13-0-45) లేదా 19-19-19 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, పత్తిలో ఎకరాకు 20625కిలోలు యూరియా, పోటాష్ 10కిలోలు ఎరువులను మొక్కఉ 5-6సెంటి మీటర్ల గుంతలు తీసివేయాలని, అధిక తేమ వల్ల నల్ల నేలల్లో పత్తి మొక్కలకు వేరుకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు 3గ్రాములు కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా 1గ్రాములు కార్బెండజిమ్ లీటరు నీటిలో కలిపి, ఆ ద్రావణాన్ని తెగులు, సోకిన మొక్కల పాదుల చుట్టూ నేలపై పోయాలని, పత్తి పంట విత్తిన 20 నుంచి 25 రోజులలో వచ్చే గడ్డి జాతి, వెడల్పాకు కలుపు మొక్కలను నివారించడానికి క్విజాలో ఫాప్ ఈథైల్ 2మిలి లీటరు + పైరిథాయో బ్యాక్ సోడియం 1.25మిలీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు పీ.వేదిత, బి. మహేష్, బి.జగదీశ్వర్, జి.ఉష, ఎస్‌కె మున్ని, కె.ప్రతిభ పాల్గొన్నారు.

# విధుల నిర్వహణలో అలసత్వం వహించవద్దు

## - పనులు చేయలేకపోతే చర్యలు తప్పవు.... - సీజనల్ వ్యాధులు నివారణలో అందరి బాధ్యత




కారేపల్లి, జూలై 28, ప్రభాతవార్త :

గ్రామ పంచాయితీలలో విదుల నిర్వహనలో ఆలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలుపుతూ... పంచాయితీలలో అధికారులు, ప్రజాప్రతినిధులు తాము నిర్వర్తించాల్సిన హక్కులను బాధ్యతలను సమానంగా నిర్వర్తించాలని అప్పుడే వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుందని సింగరేణి మండల ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్ వుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కారేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.... ప్రభుత్వం నుంచి నిదులు వచ్చిన సందర్భంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్క ప్రజాప్రతినిధికి ఉందని అదే విధంగా మాట్లాడుతూ.... ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన సందర్భంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్క ప్రజాప్రతినిధికి ఉందని, అదే విధంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలను కాపాడాల్సిన బాధ్యత సైతం ఉందన్నారు. అనేక మంది ప్రజా ప్రతినిదులు, అధికారులు తమ హక్కులు మాత్రం బలంగా ప్రశబ్నిస్తున్నారని బాద్యతలు విస్మరిస్తున్నారని ఇది ఆరోగ్యకరమైన వ్యవస్థకు సరైనది కాదన్నారు. పంచాయితీలకు ప్రతి నెల డబ్బులు వస్తున్నాయని నిర్దేశించిన వాటికోసం ఖర్చు పెట్టాల్సి ఉండగా వాటిని పట్టించుకోకపోవడం వల్ల పంచాయితీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. కార్యదర్శులు బాద్యతగా మెలగాలని, గ్రామంలో ప్రతి ఒక్కరికి వ్యక్తిగత పరిశుభ్రతపైన అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాదులకు అసువుగా ఉన్న ఈ కాలంలో కార్యదర్శులు పారశుద్ధ్య కార్యక్రమాలు సరిగా చేపట్టకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ..... గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణ కల్పించడం, త్రాగునీరు అందించడం మనందరి బాద్యత అని అన్నారు. రోగాలు వచ్చిన తర్వాత అధించడం మనందరి బాద్యతన్నారు. రోగాలు వచ్చిన తర్వాత మందులు అందజేయడం కంటే అసలు ఎవ్వరూ రోగాల భారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమమైన మార్గమన్నారు. డ్రైడే కార్యక్రమాలు ఫోటోలకే పరిమితం క ఆకుండా పూర్తి స్థాయిలో ప్రాముఖ్యతను కార్యక్రమం జరిగే పరిసర ప్రాంతం ప్రజలకు వివరించి వాటిపైన అవగాహన కల్పించి భవిష్యత్తులో అదికారులు డ్రైడే చేపట్టే అవకాశం లేకుండా చేయాలన్నారు. గ్రామాలలో పాగింగ్ మిషన్‌లు నడిపంచాలని, ఫాగింగ్ మిషన్లు మరమ్మత్తులు చేయించాలని, పాగింగ్ మిషన్ లేని పంచాయితీలకు జిల్లా లకెక్టర్ ద్వారా అందించనున్నమన్నారు. గత సంవత్సరం జిల్లా కలెక్టర్ గౌతమ్ కృషితో ఖమ్మం జిల్లా డెంగ్యూ వ్యాధి ప్రబలే జిల్లాల నుంచి పూర్తిగా బయటపడిందని, నిరంతరం వెంటపడి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతోనే ఇది సాధ్యమైందన్నారు. ఈసారి సైతం అన్ని శాఖలు సమన్వయంతో సింగరేణి మండలాన్ని డెంగ్యూ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయానల్నారు. మండల వైద్యధికారి సురేష్, సీజనల్ వ్యాధులు వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్‌నాయక్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎంపీవో శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా డాక్టర్ మురళీకృష్ణ జన్మదిన వేడుకలు




వైరా, జులై28, ప్రభాతవార్త:

లయన్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జన్మదిన వేడుకలు శుక్రవారం వైరాలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగిన మురళీకృష్ణ జన్మదిన వేడుకల్లో మాట్లాడుతూ వైరా క్లబ్ యొక్క ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన ఘనత డాక్టర్ కాపా మురళీకృష్ణకి దక్కుతుందని అన్నారు. వరసిద్ధి వినాయక మందిరం నందు పూజ అనంతరం వైరాకు చెందిన యువతి క్రికెట్ రంజిలో ఆడుతూ ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న విషయాన్ని తెలుసుకొని రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు కాళ్ళు లేని ఆర్థికంగా వెనుకబడిన మహిళకు వీల్‌చైర్ అందించారు. బిఫార్మసీ చదవుతూ ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న వైరాకు చెందిన విద్యార్థినికి రూ.5వేలు అందించారు. 12వ వార్డు నందు వివిధ రకాలైన పండ్ల మొక్కలను రోడ్డుకి ఇరువైపులా నాటారు. లయన్ విడిజి2 నంబూరి మధు మాట్లాడుతూ లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ అందించిన సేవలు మరువలేనివి అని, ప్రతి ఒక్కరూ లయన్ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి అండగా లయన్స్‌క్లబ్ నిలుస్తుందని, లయన్ సేవలు మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, రీజన్ చైర్‌పర్సన్ లగడపాటి ప్రభాకర్, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి డాక్టర్ కాపా చంద్రకళ, కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, కొణతాలపల్లిల సుబ్బారావు, వై.బుచ్చిరామారావు, నూకల వాసు, నూకల ప్రసాద్, వజినేపల్లి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు మోకాళ్ళపై నడిచి నిరసన



కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లిలో గ్రామ పంచాయితీ కార్మికులు 23వ,రోజు నిరవధిక సమ్మెలో భాగంగా మోకాళ్ళపై నడిచి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. చేయి చేయి పట్టుకొని రాజీవ్‌గాంధీ సెంటర్‌లో మానవహారం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, ప్రజాపంథ మండల కార్యదర్శి ఎన్వీ రాకేష్ మాట్లాడుతూ.... కార్మికుల న్యాయ పరమైన సమస్యలను తెలంగాణ సర్కార్ సత్వరమే పరిస్కరించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నేతలు నరాటి నాగేశ్వరరావు, మేకల మల్లిఖార్జునరావు, శీలపాక శేషయ్య, అజ్మీర రమేష్‌నాయక్, వర్ల ఇసాక్, మేకల రామారావు, జర్పల దశరథ్, వీరు, హతిరాం, సురేష్, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, పెరుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేయాలి.

కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి నిర్మించి ఆదుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ డిమాండ్ చేశారు. మద్దులపల్లి గ్రామంలో శుక్రవారం ఇల్లు లేని నిరుపేదల నివాస గృహాలపై ప్రత్యేక సర్వే నిర్వహించారు. గ్రామంలో 100, మండలంలో 3000డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరులో ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

## తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసిన ముగ్గురికి డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి

*తల్లాడ, జూలై 28, (ప్రభాతవార్త)*

తల్లాడ తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసిన ముగ్గురికి డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు లభించాయి. గురువారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన జంబో పదోన్నతులు కల్పించడంలో భాగంగా తల్లాడ తహశీల్దార్ కార్యాలయంలో 2012కు ముందు డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేసిన సీహెచ్. కోమల్‌రెడ్డి పదోన్నతిపై కరీంనగర్‌కు వెళ్ళారు. అనంతరం ఇటీవల ఎన్నికల ముందు తహశీల్దార్‌గా పనిచేసిన డిఎస్. వెంకన్న రెండేళ్ళపాటు తహశీల్దార్‌గా పనిచేసి బదిలీపై వరంగల్ జిల్లా నెక్కొండకు బదిలీ అయ్యారు. అలాగే ఎన్నికల అనంతరం తహశీల్దార్‌గా వచ్చిన జి. శ్రీలత డిప్యూటీ కలెక్టర్ పోస్ట్‌ను దక్కించుకోగా బిల్లుపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తూ గ్రూప్-2 కు ఎంపికైన జి. నరసింహారావు పదోన్నతిలో అగ్రభాగాన ఉన్నారు. ఏది ఏమైనా ఉద్యోగులకు జవాబుదారీ తనంతో పాటు బ్రతకటానికి వీలు కల్పించే విధంగా చైతన్యవంతమైన తల్లాడ మండలం నుండి డిప్యూటీ కలెక్టర్ పదన్నోతులలో నలుగురికి స్థానం కల్పించడంలో తల్లాడ తహశీల్దార్ కార్యాలయానికి గుర్తింపు లభించినట్లైంది. విచిత్రం ఏమిటంటే గతంలో డిప్యూటీ కలెక్టర్, ఆర్డిఓ పోస్టుకు డివిజన్ స్థాయిలో గుర్తింపు ఉండగా ప్రస్తుత పరిస్థితుల్లో భవిష్యత్తులో ఒక అటెండర్‌తోనే కాలం వెళ్ళదీసుకునే పరిస్థితి రాబోతుందని రెవెన్యూలో పదవీ విరమణ పొందిన ఓ సీనియర్ ఉద్యోగి వ్యాఖ్యానించారు. డిప్యూటీ కలెక్టర్ల కంటే తహశీల్దార్ కార్యాలయంలోనే ప్రజలకు సేవ చేయొచ్చని ఆయన వ్యాఖ్యానించారంటే భవిష్యత్తులో తహశీల్దార్ కార్యాలయం కేవలం రిజిస్ట్రేషన్లకే పరిమితం కానుందా అనే సందేహం కలగక మానదు.

## బాధితురాలికి రూ. ఐదువేల ఆర్థిక సహాయం



*సత్తుపల్లి, జూలై 28, (ప్రభాతవార్త):*

గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని రామగోవిందాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని తాడిపత్రి అచ్చమ్మ చుట్టిల్లు కూలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బాధితురాలికి రూ. 5000 వేలు ఆర్థిక సాయంతో పాటు నిత్యవసర సరుకులు 50 కేజీల బియ్యం అందించగా, అట్టి సహాయాన్ని మండల ప్రెసిడెంట్ సంఘం అధ్యక్షులు మందపాటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం బాధితురాలు అచ్చమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేతి శ్రీనివాసరావు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తోట నరేష్‌బాబు, బీసీ సెల్ మండల అధ్యక్షులు గాయం రాంబాబు, బీఆర్ఎస్ నాయకులు రామిశెట్టి శివ, అద్దాల బాబురావు, బేతి మహేష్,, బేతి మారేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును తొలగించిన ఆర్అండ్‌బి శాఖ అధికారులు



*సత్తుపల్లి, జూలై 28, (ప్రభాతవార్త):*

గడ కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావంగా సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం గ్రామం నుండి అన్నపురెడ్డి వెళ్లే రహదారి మధ్యలో చెట్టు విరిగి పడిపోయి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది వాతావరణం నెలకొంది. శుక్రవారం ప్రధాన రహదారి మధ్యలో కిష్టారం వైపుగా వెళ్లే వాహనాలకు, ప్రయాణికులకు మరియు అన్నెపురెడ్డిపల్లి వైపు నుండి సత్తుపల్లి వైపు వచ్చే వాహనాలకు, ప్రయాణికులకు అంతరాయం ఏర్ప డింది. విషయం తెలుసుకున్న ఆర్ అండ్ బిశాఖ జేఇ. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది చెట్టును తొలగించడం జరిగింది. దీంతో వాహనదారులకు, ప్రయాణికుల రాకపోకలు తిరిగి పునరావృ తమైయ్యాయి.


## పెండింగ్‌లో వున్న వేతనాలు చెల్లించాలి

*సత్తుపల్లి, జూలై 28, (ప్రభాతవార్త):*

సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత నాలుగు నెలలుగా కాంట్రాక్టర్ వేతనాలు ఇవ్వడం లేదని పారిశుద్ధ్య కార్మికులు విషయాన్ని హాస్పిటల్ సూపరిండెంట్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. శుక్రవారం హాస్పిటల్ ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, సంబంధిత కాంట్రాక్టర్ కూడా అందుబాటులో లేదని, ఫోన్‌కు కూడా స్పందించడం లేదని వాపోయారు. నాలుగు నెలల పాటు జీతాలు ఇవ్వకపోతే మేము ఎలా జీవించాలని, మా జీవనాధారమే ఇదని అన్నారు. రూ. 12093 నికర జీతం రావాల్సి ఉండగా, 10,500 మాత్రమే చెల్లిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వేతనాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 22 మంది పారిశుధ్య కార్మికులు ప్రశాంత్, కుమారి, జయమ్మ, రాజేశ్వరి,




## భారీ వరదలకు నీట మునిగిన ఇల్లు



*తల్లాడ, జూలై 28, (ప్రభాతవార్త)*

గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లపైకి భారీగా వరద నీరు చేరటంతో మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన చిట్టెం రామారావు ఇల్లు నీట మునిగింది. ప్రహరిగోడ ఇరువైపులా పగిలిపోయి పడిపోయింది. సుమారు లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించాలని బాధితుడు వాపోయాడు. భారీ వర్షాల మూలంగా మండలంలో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.

## లక్ష్మారెడ్డిని పరామర్శించిన కొండూరు సుధాకర్



*తల్లాడ, జూలై 28, (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడుగునూరి లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికాగా విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బలపరిచిన సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ శుక్రవారం ఆయన్ను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిటిసి దగ్గుల రఘుపతిరెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, నారపోగు వెంకటేశ్వర్లు, పోట్రు శ్రీనివాసరావు, బానోత్ నరసింహారావు, గొడుగునూరు శ్రీనివాసరెడ్డి, మాగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికులకు అన్నదానం




*తల్లాడ, జూలై 28, (ప్రభాతవార్త)*

లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని సమ్మె చేస్తున్న పంచాయితీ కార్మికులకు అన్నదానం నిర్వహించారు. శుక్రవారం లయన్స్ క్లబ్ చైర్మన్ వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలంటూ ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి. వెంకటేశ్వర్లు, డి. రాజశేఖర్‌రెడ్డి, బి. ఆంజనేయులు, వి.చిన్న కృష్ణారెడ్డి, కె. వెంకటేశ్వర్లు, టి. మురళి, నరసింహారావు, పి. నరసింహారావు, గ్రామపంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## పల్లెల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు

*కల్లూరు, జూలై 28, (ప్రభాతవార్త)*

కల్లూరు మండల పరిధిలోని కల్లూరు, చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి కొబ్బరిబోండాలు, టైర్లు, గాబులలో నీటి నిల్వలను తొలగించారు. తరుణ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మూడు నెలల పాటు దోమలు పుట్టకుండా, కుట్టకుండా పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని వైద్యులు నవ్యకాంత్, తబస్సుమ్, పర్యవేక్షకులు రామారావు, ఛార్లెస్, రేవతి, శ్రీకర్, ఎఎన్ఎంలు సునీత, కృష్ణవేణి, నాగమణి, నాగవేణి, ఆశాలు, గ్రామ కార్యదర్శులు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితరణ



*కల్లూరు, జూలై 28, (ప్రభాతవార్త)*

కల్లూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భర్త లేని ఓ నిరుపేద మహిళలకు కుట్టుమిషన్‌ను అందజేశారు. శుక్రవారం క్లబ్ సెక్రటరి లంక అప్పల్నాయుడు నివాస ప్రాంగణంలో పిఎంజెఎఫ్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, పిడిజి పుట్టిన రోజు సందర్భంగా ఆదూరి అరుణ అనే నిరుపేద మహిళకు కుట్టు మిషన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ మండల అధ్యక్షులు క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ రాయల సత్యనారాయణ, గుర్రం శ్రీను, రాయల నాగేశ్వరరావు బ్రదర్స్, దారా అనిల్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌కు ఆర్థిక సహాయం



*కల్లూరు, జూలై 28, (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన సీనియర్ ఎలక్ట్రీషియన్ నల్లగట్ల దాసుకు మండల ఎలక్ట్రీషియన్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. 15 వేల నగదుతో పాటు, 25 కేజీల బియ్యం జిల్లా అధ్యక్షులు ధర్నాసి బాలరాజు చేతుల మీదుగా అందజేశారు. ఇటీవల కాలంలో దాసు పక్షవాతానికి గురై అనారోగ్యం పాలై కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటాన్ని చూసి తోటి కార్మికులు చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జూపూడి జయరాజు, ప్రధాన కార్యదర్శి సూరి, సహాయ కార్యదర్శి రామదుగు హరి, ప్రచార కార్యదర్శి ఇల్లూరి రవి, సలహాదారులు నరసింహాచారి, యూనియన్ మీడియా ఇంఛార్జి దాసరి డేవిడ్ రాజు పాల్గొన్నారు.

### రహదారి సౌకర్యం లేక

# వందల ఎకరాల భూములతో సేద్యానికి నోచుకోవట్లేదు....

## అంతర్ జిల్లాల రోడ్డు నిర్మాణం చేపట్టాలని రైతుల డిమాండ్



**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**
రహదారి సౌకర్యం లేక వందలాది ఎకరాల భూములు సేద్యానికి నోచుకోవట్లేదని వెంటనే పిండిప్రోలు నుండి మహబూబ్‌బాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలక్కోయిలపాడు వరకు బీటీ రోడ్డు నిర్మించాలని పిండిప్రోలు రైతాంగం గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలో పనిచేసిన పాలకులు వాగ్దానాలు ఇచ్చినప్పటికి అవి నెరవేరలేదు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాయాంలో ఈ రోడ్డు నిర్మాణం చేపడతామని ఈకీరు పై బ్రిడ్జి కం చెక్ డాం నిర్మించి అంత జిల్లాలకు రహదారి ఏర్పడుతుందని మాటలు చెప్పినప్పటికి ఆచరణ సాద్యం కాలేదు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ఎమ్మెల్సీ తాత మధుసూదన్ వాగ్దానాలు చేసినప్పటికి నెరవేరకపోవడంతో ప్రజలు రైతులు నిరుత్సాహపడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రజల సౌకర్యార్ధం రోడ్డు నిర్మాణాలు రూ. కోట్లు ఖర్చు పెట్టి చేస్తున్నప్పటికి కొందరు అధికారుల నిర్లక్ష్యంతో అవసరం ఉన్న రోడ్డుని కాకుండా అవసరం లేని దగ్గర బీటీ రోడ్డు నిర్మిస్తూ అవసరం ఉన్న రోడ్డుని కాకుండా అవసరం లేని దగ్గర బీటీ రోడ్డు నిర్మిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పిండిప్రోలు రైతాంగం ప్రజలు ఆరోపిస్తున్నారు. పిండిప్రోలు బస్టాండ్ సెంటర్ నుంచి చిలకోయలపాడుకి సుమారు. 15కిలోల మీటర్ల దూరం ఉండగా గతంలో ఆర్ అండ్ బి అధికారులు సర్వే చేసి కొలతలు వేశారు. కానీ రోడ్డు నిర్మాణం చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ వందలాది ఎకరాల భూములను సేద్యం చేయట్లేదు. రోడ్డు నిర్మాణం చేపట్టినట్లయితే రైతులు పంటలు పండించుకుని వారి ఆర్దికంగా అభివృద్ది చెందుతారు. ఈ రోడ్డు నిర్మాణం చేపడితే సన్న, చిన్న కారు రైతులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిదులు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

# పునరావాస బాధితులకు డా॥ అల్లిక పరామర్శ



**ఖమ్మం (రూరల్), ప్రభాతవార్త**
ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట సర్కిల్ రామలీల ఫంక్షన్‌మాల్లట ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితుల్ని శుక్రవారం మధ్యాహ్నం బీఎస్‌పి పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా॥ అల్లిక వెంకటేశ్వరరావు పరామర్శించి బాధితులకు ధైర్యం చెప్పారు. 126కుటుంబాలకు చెందిన 300మంది బాధితుల్ని ప్రభుత్వం అందిస్తున్న సహాయ కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారిలో నిండు గర్భినీ, నలుగురు షుగర్ వ్యాధిగ్రస్తులతోను, అక్కడ ఉన్న డాక్టర్‌తో మాట్లాడి వారికి అందిస్తున్న వైద్య సేవల్ని అడిగి తెలుసుకున్నారు. వర్షాలు వచ్చినప్పుడల్లా ఇలా పునరావాస కేంద్రాల్లో తలదాచుకునే అవసరం లేకుండా శాశ్వత పరిష్కారం చేపేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## కరకట్ట నిర్మాణం చేయాలి: బాగం



**ఖమ్మం (రూరల్), జూలై 28, ప్రభాతవార్త :**
మున్నేటి పరివాహక ప్రాంతంలో ప్రభుత్వం తక్షణమే కరకట్ట నిర్మానం చేయాలని సీపీఐ పార్టీ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు శుక్రవారం డిమాండ్ చేశారు. ఖమ్మం రూరల్ మండలంలో జలగం నగర్, నాయుడుపేట, కేబీఆర్ నగర్, సాయిప్రబాత్ నగర్‌లో సీపీఐ జిల్లా బృందం పర్యటించారు. తొలుత వరద బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా భాగం మాట్లాడుతూ.... మున్నేరు ఉదృతితో నష్టపోయిన ప్రజలకు రూ. 25వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా దెబ్బతిన్న ఇండ్లు, సామాన్లను అధికారుల చేత అంచనా వేయించి తక్షణమే సహాయ చర్యలు చేపట్టాలన్నారు. వరదలు వచ్చిన ప్రతిసారి ప్రజలు నష్టపోతున్నారని, దీనికి పరిష్కారం కరకట్టే పరిష్కార మార్గంమన్నారు. అనంతరం అక్కడి నుంచి రామ్‌లీలా ఫంక్షన్ హాల్‌లోని పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు జానీమియా, ఏఐటీయుసీ నాయకురాలు సీతామహాలక్ష్మీ, మహిళా సమైక్య నాయకురాలు పోటు కళావతి తదితరులు పాల్గొన్నారు.

## సతీషన మరణం బాధాకరం : ఎమ్మెల్యే కందాళ



**ఖమ్మం (రూరల్), జూలై 28, ప్రభాతవార్త :**
ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్‌కి చెందిన పెంద్ర సతీష్ నిన్న తన ఇంటిలో సామాన్లు తెచ్చుకునేందుకు వెలుతుండగా వరద తాకిడికి గల్లంతై మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పాలేరు కందాళ ఉపేందర్‌రెడ్డి పెంద్ర సతీష్ భౌతిక కాయానికి నివాళులర్పించి వారి



కుటుంబ సభ్యులను ఓదార్చి తక్షణ సహాయంగా రూ. 50వేలను అందించారు. ఖమ్మం జిల్లా టీటీడీసీ సమావేశ మందిరంలో నిర్వహించిన మున్నేరు వరదల జిల్లా స్దాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... జలగం నగర్‌కి చెందిన సంద్ర సతీషన మరణం దురదృష్టం. ఒక్క ఘటన జరగకుండా ఉండి ఉంటే బాగుండేది. వరద సమయంలో సహకరించిన అధికార యంత్రాంగానికి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.




## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నేలకొండపల్లి, జూలై 28 ప్రభాతవార్త:**
ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, బోదకాలు, అతిసార వంటి వ్యాధులు గ్రామాలలో ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండి తగిన ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని నేలకొండపలి ్ల ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. నేలకొండపలి ్ల పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది శుక్రవారం చెరువుమాధారం గ్రామం నందు డ్రైడేఫ్రైడే కార్యక్రమంను నిర్వహించారు. గ్రామంలోని మురుగు కాల్వలను శుభ్రం చేయించారు. మురుగు నీరు నిల్వలేకుండా చేసారు. ఈ సందర్బంగా పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ వేడిగా ఉన్న ఆహారాన్ని మాత్రమే భుజించాలని, కాచి వడపోసిన నీటిని తాగాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన చెప్పారు. జ్వర లక్షణాలు కనిపించినప్పుడు సమీపంలోని సబ్‌సెంటర్ లేదా పిహెచ్‌సిని సందర్శించి తగు వైద్య పరీక్షలు, చికిత్సలు చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం గ్రామ సర్పంచ్ ఈవూరి సుజాత, హెచ్‌ఇవో చంద్రశేఖర్, ఏఎన్‌ఎంలు జ్యోతి, శ్రీదేవి, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

**నేలకొండపల్లి, జూలై 28 ప్రభాతవార్త:**



శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు అందరు సహకరించాలని ఎస్సై బొల్లగాని సతీష్ వెల్లడించారు. పోలీసు స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సతీష్‌ను శుక్రవారం స్దానిక మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ వాజిద్ ఆధ్వర్యంలో మజీద్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కల్సి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై బి.సతీష్‌కు వారు శాలువా కప్పి సన్మానించారు. పోలీసు స్టేషన్ ఆవరణలో నాటాలని ఒక మొక్కను వారు అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మజీద్ కమిటీ అధ్యక్షుడు షేక్.జమాల్, కార్యదర్శి మహమ్మద్ వాజిద్, సభ్యులు షేక్.జహీరుద్దీన్, షేక్.మస్తాన్, షేక్.రహీం, షేక్.జాన్‌మహమ్మద్, షేక్.ఖాలీద్, షేక్.సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల మానవహారం



**నేలకొండపల్లి, జూలై 28 ప్రభాతవార్త:**
తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు నేలకొండపలి ్లలోని పిఎస్సార్‌సెంటర్ నందు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 23వ రోజుకు చేరింది. ఈ సందర్బంగా ఖమ్మం–కోదాడ ప్రధాన రహదారి పై వారు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల పారిశుద్ధ్యపు కార్మికులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన రెవెన్యూ అదనపు కలెక్టర్

కొత్తగూడెం, జూలై 28 - ప్రభాతవార్త:



రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా పి.రాంబాబు విధుల్లో చేరారు. శుక్రవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలను మరానయద పూర్వకంగా కలిశారు. నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రాంబాబు జిల్లాకు బదిలీపై వచ్చారు. ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు.

## పునరావాస కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

కొత్తగూడెం, జూలై 28 - ప్రభాతవార్త:

కొత్తగూడెం మండల పరిధిలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆకస్మికంగా తనిఖీ చేశారు. పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలను ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన అత్యవసర వైద్య కేంద్రాన్ని సందర్శించారు. ఏదేని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తక్షణమే వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అత్యవసర సేవలకు పాము, తేలు వంటి విష జంతువుల మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం ఎస్సీ కాలనీలో శిధిలావస్థలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు వల్ల శిధిలావస్థలో ఉన్న ఇళ్లు నానిపోయి కూలడానికి అవకాశం ఉంటుందని, ప్రజలు పునరావాస కేంద్రాల్లో ఉంచాలని అన్నారు. అనంతరం ఎస్‌సీబీనగర్‌లో పర్యటించారు. వర్షపు వరద నిలుస్తున్న సందర్భంగా నిల్వ ఉండకుండా తరలించే విధంగా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూధన్ రాజు, మున్సిపల్ కమిషనర్ రఘు, తహసీల్దార్ శర్మ, ఎంపీడీవో మంగమ్మ, ఎంపీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

## పెరిగిన గోదావ(ర్రి)రీ

**-ఆందోళనలో ముంపుగ్రామాల ప్రజలు**

**-పునరావాస కేంద్రాలకు తరలిస్తున్న అధికారులు**

పినపాక,జులై28,ప్రభాతవార్త.



గోదావరి వరదలు తగ్గినట్లే తగ్గి మళ్ళీ వేగంగా పెరగడంతో ముంపు ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.గురువారం శాంతించిన గోదావరి శుక్రవారం పెరగడంలో ముంపుగ్రామాలైన టి కొత్తగూడెం బాధితులను అధికారులు చేగర్చల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాసకేంద్రానికి తరలించారు.భూపతిరావుపేట బాధితులను జానంపేట రైతువేదికలో పునరావాసం కల్పించారు. సింగిరెడ్డిపల్లె, చింతలబయ్యారం ముంపు బాధితులను వెంకటరావుపేట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాసకేంద్రానికి తరలించారు. ఏడూళ్ళ బయ్యారం పంచాయతీలోని రెండు కాలనీల బాధితులను పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలకు తరలించారు.పినపాక,సీతంపేట చుట్టుప్రక్కల ముంపుబాధితులను ఏడూళ్ళబయ్యారం క్రాస్‌రోడ్డులోని జివిఆర్ ఫంక్షన్‌హాల్‌కు తరలించారు.ఎడతెరిపిలేని వర్షాలకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నందున అధికారులు కంటిమీద కునుకులేకుండా ప్రజలను అప్రమత్తంచేస్తూ వారికి తగిన సదుపాయాలు కల్పిస్తున్నారు. తహశీల్దార్ చల్ల ప్రసాద్, ఎంపీడీఓ చంద్రశేఖర్,ఎంపీఓ వెంకటేశ్వర్లు పంచాయతీ సిబ్బందితో తాగునీటి సౌకర్యం,శానిటేషన్ పనులు చేపడుతున్నారు. గోదావరి వరదలు పెరిగిన నేపథ్యంలో శుక్రవారం ముంపుప్రాంతాలను మణుగూరు సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు, ఏడూళ్ల బయ్యారం సీఐ రాజగోపాల్,ఎస్సై నాగూల్ మీరాఖాన్‌తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని,చేపలవేటకు వెళ్ళొద్దని,గోదావరి పరిసరప్రా ంతాలకు వెళ్ళొద్దని హెచ్చరించారు.ముంపు ప్రాంతాల ప్రజలు అధికారులకు సహకరించి పునరావాసకేంద్రాలకు రావాలని తహశీల్దార్ చల్ల ప్రసాద్ కోరారు.పునరావాసకేంద్రాలలో అన్ని వసతులు సమకూర్చినట్లు తెలిపారు.

# ఉగ్రరూపం దాల్చుతున్న గోదావరి

**-లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు**

**-సీతమ్మవారి నారచీరల ప్రదేశాన్ని ముంచెత్తిన వరద నీరు**

**-దుమ్ముగూడెంలో వరదలను పరిశీలించిన ఏఎస్పీ పారితోష్ పంకజ్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నదిలో భారీగా వరద నీరు చేరడంతో గోదావరి పొంగి ప్రవహిస్తుంది. మండలంలోని పర్ణశాల, దుమ్ముగూడెం వద్ద గోదావరి పరవళ్ళు తొక్కుతుంది. దీంతో గోదావరి పరివాహక గ్రామాల చుట్టూ వరద నీరు చేరింది. ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలకు వెళ్ళే రహదారిపై గోదావరి వరద నీరు చేరింది. పర్ణశాలలోని సీతవాగుకు గోదావరి ఎగపోటు నీరు రావడంతో సీతమ్మవారి నారచీరల ప్రదేశం నీటిలో మునిగింది. అలాగే దుమ్ముగూడెం మండలంలోని సున్నంబట్టి గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారిపైకి కూడా గోదావరి వరద నీరు చేరింది. భద్రాచలం చర్ల, ప్రధాన రహదారి, దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామ సమీపంలో గోదావరి ఎగపోటు నీరు చేరడంతో



భద్రాచలం, చర్ల వెళ్ళే రాకపోకలు నిలిచిపోయాయి. గంగోలు గ్రామం వద్ద డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో నివాసం ఉంటున్న ప్రజలను కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో ఉన్న పునరావాస కేంద్రానికి అధికారులు తరలించారు. రేగుబల్లి గ్రామశివారులో లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను అధికారులు పునరావాస కేంద్రానికి తరలించారు. గోదావరి పరివాహక గ్రామాలైన సున్నంబట్టి, ఎం.కాశీనగరం గ్రామాలకు చెందిన ప్రజలను మంగువాయి బాడువా ఆశ్రమ పాఠశాలలో పునరావాస కేంద్రానికి తరలించారు.

**-పర్ణశాలను సందర్శించిన భద్రాచలం ఏఎస్పీ**

భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని గోదావరి నది పరివాహక గ్రామాలను పరిశీలించారు. పర్ణశాల వద్ద రోడ్డుపైకి వరద నీరు చేరడంతో ఆ ప్రదేశాన్ని పరిశీలించి వరద నీటిలో వాహనాలు వెళ్లకుండా భారీకేడ్లను ఏర్పాటు చేసి వరద నీరు తగ్గే వరకు పహారా నిర్వహించాలని దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్‌ను ఆదేశించారు. అలాగే భద్రాచలం, చర్ల ప్రధాన రహదారులపై వరద నీరు చేరడంతో ఆ ప్రదేశాలలో కూడా పోలీసు పహారాను పెట్టాలని ఆయన ఆదేశించారు. వరదల్లో ఎటువంటి నష్టం వాటిల్లకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ మణిధర్, ఎంపీడీవో జీ.ముత్యాలరావులు నది పరివాహక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ పునరావాస కేంద్రాలకు తరలించారు. గోదావరి నీటి మట్టం ఇంకా పెరగనున్న దృష్ట్యా ముంపు గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రానికి తరలి వెళ్ళాలని వారు విజ్ఞప్తి చేశారు. వర్కషాపు గ్రామంలోని ప్రజలను ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో పునరావాస కేంద్రానికి తరలించారు.

**-పర్ణశాలలో ఆర్డీవో పర్యటన**



భద్రాచలం ఆర్.డీ.వో మాధవి శుక్రవారం దుమ్ముగూడెం మండలం పర్ణశాలను సందర్శించారు. పర్ణశాలలోని గోదావరి వరద పరిస్థితిని పరిశీలించారు. గోదావరి పరివాహక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చేలా చర్యలు ముమ్మర పరచాలని దుమ్ముగూడెం తహసిల్దార్ మణిధర్‌ను ఆదేశించారు. గోదావరి వరద ఇంకా పెరగనుందని గోదావరి ముంపు గ్రామాల ప్రజలను అప్రతమత్తం చేస్తూ పునరావాస కేంద్రాలకు తరలించి కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఆర్.ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో ఆదివాసీ మహిళలపై అత్యాచారాన్ని తీవ్రంగా ఖండించండి

**-సీపీఐ (మావోయిస్టు) చర్ల**

**-శబరి ఏరియా కార్యదర్శి అరుణ**

చర్ల, ప్రభాతవార్త :

మణిపూర్ రాష్ట్రంలోని ఆదివాసీ మహిళలపై బ్రాహ్మణీయ మనువాద ఆర్ఎస్ఎస్ బిజేపీ ఉగ్రవాద మూకలు జరిపిన సామూహిక అత్యాచారాన్ని తీవ్రంగా ఖండించండి .. ర్యాలీలు, ధర్నాల రూపంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేయండి అంటూ శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఏరియా కార్యదర్శి అరుణ పేర్కొన్నారు. సీఎం బిరేన్‌సింగ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, మోడీ, అమిత్‌షాలు పూర్తి బాధ్యత వహించాలని, తమ పదవులకు రాజీనామా చేయాలని, కాలం చెల్లిన బ్రాహ్మణీయ మనువాదం ప్రకారమే ..? లేదా భారత రాజ్యాంగం ప్రకారమా .? ఏ పాలన నడుస్తోంది .? దేశ ప్రజలకు జవాబు చెప్పాలని ఆ లేఖ ద్వారా డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా మణిపూర్ ఆదివాసీలపై బ్రాహ్మణీయ మనువాద మెయితీ వర్గీయులు జరుపుతున్న హింసకాండలో దాదాపు 400 చర్చిలు, ఇళ్ళు, ఆస్తులు, ప్రాణ నష్టం, మహిళలపై సామూహిక అత్యాచారాలు చేస్తున్నారని, ఈ ఘటనలు బయటకు రాకుండా ఇంటర్‌నెట్‌ను బంద్ చేయించి, మణిపూర్ మీడియాను కట్టడి చేశారని, ఇప్పుడు ఇంటర్ నెట్ వదలడంతో 75 సంవత్సరాల అమృత్‌కామ్పహోత్సవ్ కాలంలో భారతమాతను చెరిచిన అమానవీయ వీడియో ఒకటి వైరల్ అయ్యిందని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ మూకలు ఆదివాసీ గ్రామాన్ని చుట్టుముట్టినప్పుడు అడవిలోకి పారిపోతుంటే పోలీసులు ఆపడంతో అక్కడికి చేరుకున్న మూకలు పోలీసుల తుపాకులతో ఇద్దరు పురుషులను కాల్చి చంపి, ముగ్గురు మహిళలను వివస్త్రులను చేసి రోడ్డుపై



ఊరేగించి సామూహిక అత్యాచారం చేసి అతికిరాతకంగా చంపేశారని, ఈ సంఘటన దేశభక్తి కలవారి నందరిని కలచివేసిందని పేర్కొన్నారు. ఈ అల్లర్లను ఆపడానికి 10 వేల మంది ఆర్మీని, 15వేల రాష్ట్ర పోలీసులను రంగంలోకి దించామని సీఎం బిరేన్‌సింగ్ ప్రకటించాడని, వాస్తవంగా అల్లర్లు ఆపడానికా ..? అల్లర్లను సాఫీగా కొనసాగించడానికా ..? ఈ మర్మన్ని దేశ ప్రజలు, మహిళలు అర్థం చేసుకోవాలని, సమాజంలో మహిళలకు సమాన హక్కు, ఆస్తి హక్కును నిరాకరించే స్త్రీని ఆట వస్తువుగా విలాస వస్తువుగా పరిగణించే నీచమైన బ్రాహ్మణీయ మనువాద వేదాల బావాజాలన్ని ఓడించండి .. మనువాద గ్రంధాలను తగలబెట్టండి .. నిన్నటి గుజరాత్ మారణకాండను, నేటి మణిపూర్ మారణకాండకు తేడా ఏమీ లేదని, వీటిని తీవ్రంగా ఖండించాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

## ఐటీసీ రోటరీ ఆధ్వర్యంలో వరదబాధితులకు అన్నదానం

సారపాక ప్రభాతవార్త:

ప్రకృతి వైపరీత్యాలు, విపత్తు నివారణ సమయంలో మేమున్నామంటూ ఐటీసీ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బీపీఎల్ పాఠశాల నందు గోదావరి వరద బాధితులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఐటీసీ




పీఎస్పీడీ ఉన్నతాధికారుల సూచన మేరకు ఐటీసీ అధికారులు పునరావాస కేంద్రంలో నకల ఏర్పాట్లు చేశారు. గత ఏడు లాగానే వరద బాధితులకు ఆపన్నహస్తం అందిస్తున్న ఐటీసీకి, రోటరీ సభ్యులకు వరద బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.